## అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** అకాలవర్షంతో అతలాకుతమైన వ్యవసవ్థను చక్కదిద్దడానికి క్షేత్రస్థాయిలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. అకాల వర్షంతో మండల కేంద్రం లోని వరంగల్‌హైధరాబాద్ జాతీయ రహదారిపై వరద నీటితో తలెత్తిన వాహనాల రాకపోకలకు అంతరాయం కల్పించిన ప్రదేశాన్ని కలెక్టర్ గురువారం సందర్శించి మరోసారి వరద నీరు జాతీయ రహదారిపైకి రాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మండెలగూడెం గ్రామంలోకి వాగులోకి భారీ వృక్షాలు కొటుకు రావడంతో వరద నీరు నిలిచిపోవడం వల్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఆర్డీవో గోపిరాం, తహశిల్దార్ ఫణికిషోర్, సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ డి నరేష్, తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 31 అక్టోబరు, 2025 | పేజీలు : 08


# రైతు కళ్లాల్లో కన్నీరు..!



తడిసి ముద్దయిన ధాన్యం

వెల్దండలో కొట్టుకుపోయిన 60 గొర్రెలు

జలదిగ్బంధంలో జనగామ

ఇంకా కొనసాగుతున్న వరద

పలు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు

**ప్రజాపక్షం/జనగామ:** మొంథా తుఫాన్ జనగామ జిల్లాను ముంచెత్తింది. ఖరీఫ్ ధాన్యం పూర్తిగా తడిసిపోవడంతో కళ్లాల్లో రైతులు కన్నీరు పెడుతున్నారు. సుమారు లక్ష క్వింటాళ్ల ధాన్యం తడిసినట్లు ప్రాథమిక అంచనా. కాగా నర్మెట మండలం వెల్దండ గ్రామంలో పతంగి చంద్రమౌళికి సంబందిచిన 60 మూగ జీవాలు కొట్టుకుపోయాయి. మరో వ్యక్తి చెందిన 50 గొర్రెలతో కలిపి 110 గొర్రెలు కొట్టుకుపోయాయి. జనగామ పట్టణం జలదిగ్భందం నుండి ఇంకా తేరుకోలేదు. హన్మకొండహైదరాబాద్ జాతీయ రహదారిపై రాఘువాపూర్ వద్ద ఇంకా వరద ఉద్రృతి కొనసాగుతుంది. రాఘువాపూర్ నుండి కుర్చపల్లికి వెల్లె రోడ్డు గేట్ వద్ద కొట్టుకుపోయింది. గానుగుపహాడ్ కల్వర్టు తెగిపోవడంతో వరద ఉధృత్రికి కొనసాగుతుంది. పాలకుర్తి, తరిగొప్పుల, నర్మెట, కుందారం ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గురువారం వర్షం తగ్గుముఖం పట్టినా వరద ఉధ్రితి మాత్రం తగ్గడం లేదు.

**కళ్లాల్లో కన్నీరు**

మొంథా తుఫాన్ రైతుల్ని నిండా ముంచింది. వరి కోసి అమ్మకానికి ధాన్యాన్ని కళ్లాల్లో పోయగా పూర్తిగా తడిసిపోయింది. దీనితో రైతులు కన్నీరు పెడుతున్నారు. రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామంలో సుమారు 7వేల వస్తాల ధాన్యం పూర్తిగా తడిసింది. ధాన్యం రాసుల కింద నుండి నీరు వెళ్లడంతో పూర్తిగా తడిశాయి. నిడిగొండ, కోమళ్ల, కంచనపల్లి గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి. ఇక బచ్చన్నపేటలో వర్షం తీవ్రంగా కురవడంతో అక్కడ వరి పంట పూర్తిగా నేలమట్టమైంది. కళ్యాల్లోని ధాన్యం పూర్తిగా తడిసింది. స్టేషన్‌ఘనపూర్, దేవరుప్పుల, పాలకుర్తి, స్టేషన్‌ఘనపూర్‌లోనూ ఇదే పరిస్థితి. నిడిగొండ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ స్వయంగా పరిశీలించి రైతుల్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం అమ్మే దశలో మొంథా తుఫాన్ ఒక్కసారిగా 12 గంటలల్లోనూ అతలాకుతలం చేయడంతో రైతుకు మిగిలింది దుఃఖమే తప్ప మరేమీ లేదు.

**జనలదిగ్బంధంలో జనగామ**

జనగామ పట్టణం ఇంకా జల దిగ్భందంలోనే ఉంది. వర్షం కురిసి 12 గంటలు దాటినా వరద ఉద్రృతి తగ్గడం లేదు. జనగామ పట్టణంలోని లక్ష్మి బాయికుంట, బాలాజీనగర్, జ్యోతి నగర్ కాలనీలు పూర్తిగా నీట మునిగాయి. జ్యోతినగర్ కాలనీ ఇంకా వరద ఉద్రృతి నుండి తేరుకోలేదు. లక్ష్మి బాయి కుంటలో ఇళ్లలోకి నీరు చేరడంతో అక్కడి నీటిని బయటకు పంపేంచే ప్రయత్నాలు చేశారు. జనగామ బస్టాండ్ నుండి హైదరాబాద్ వెల్లె రోడ్డు పూర్తిగా నీటితో చెరువును తలపించేలా ఉంది. వాహనాలకు సైతం ఇబ్బంది తలెత్తడంతో వరద నీటిని త్వరగా కిందకు పంపించేందుకు అధికారులు ప్రయత్నం చేశారు.

**జనగామ మార్కెట్‌లో తడిసి ముద్దైనవరి ధాన్యం**

ఇక జనగామ మార్కెట్‌కు ధాన్యం తెచ్చిన రైతుల పరిస్థితి సైతం ఆగమయ్యాగోచరంగా మారింది. షెడ్స్ కింద కాకుండా పత్తి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఆరబోయగా పూర్తిగా కొట్టుకుపోయింది. కొంత ధాన్యం నీటిలో తేలియాడింది. గురువారం రైతులు వెళ్లి తమ ధాన్యాన్ని కాపాడే ప్రయత్నం చేసినా ప్రయోజనం లేకపోయింది. ఇలా పూర్తిగా జనగామ మొంథా తుఫాన్‌తో తీవ్రంగా నష్టపోయింది.

## మిషన్ భగీరథ తాగునీటి సమస్యను
# త్వరితగతిన పునరుద్ధరించాలి

అధికారులను ఆదేశించిన

కలెక్టర్ రాహుల్ రాజ్

**ప్రజాపక్షం/మెదక్:** మిషన్ భగీరథ తాగు నీటి సమస్యను త్వరితగతిన పునరుద్ధరించాలని, పనిచేయని మోటార్లను వెంటనే రిపేరు చేసి,భవిష్యత్తులో తాగునీటి సమస్యలు పునరావృతం కాకుండా పటిష్ట కార్యచరణ చర్యలు చేపట్టాలని భగీరథ అధికారులను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.హవేలీ ఘన్ పూర్ మండలం జక్కన్నపేట్ గ్రామంలోని మిషన్ భగీరథ పంప్ హౌస్ ను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ముందుగా జక్కన్నపేట ఇంటర్మీడియట్ పంప్ స్టేషన్లో పనిచేయని మోటార్లను పరిశీలించారు.వెంటనే మరమ్మత్తులు చేసి సాధ్యమైనంత త్వరగా మిషన్ భగీరథ నీళ్లు 35 గ్రామాలకు పంపించాలని అప్పటి వరకు తాత్కాలికంగా లోకల్ సోర్సెస్ ద్వారా అన్ని గ్రామాలలో మంచి నీళ్లు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పెద్దిరెడ్డి పేట నుండి జక్కన్నపేట ఇంటర్మీడియట్ పంప్ హౌస్ కి నీరు సరఫరా అవుతుందని, అక్కడి నుండి 35 గ్రామాలకు నీటి సరఫరా జరుగుతుందని, 75 హెచ్పి మోటార్స్ రెండు కాలిపోవడం వల్ల గత వారం రోజుల నుండి నీటి సరఫరా నిలిచిపోయిందని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామాల్లో ఉన్న నీటి వనరుల నుండి సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన మోటార్లు మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం, నికిత, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.



# రైతు కష్టం కన్నీటి పాలు

కుండపోత.. అన్నదాత గుండె కోత

అకాల వర్షం.. అపార నష్టం

తుఫాన్‌తో నేల కొరిగిన వరి, పత్తి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయానికే అకాల వర్షానికి పంటలు దెబ్బతిని అన్నదాత గుండెలవిశేలా విలపిస్తున్నాడు. తెచ్చిన పెట్టుబడి ఎట్ల తీర్చాలని రైతులు మనోవేదనకు గురవుతున్నారు. మొథాం తుఫాను ప్రభావానికి పంటలు రైతు కష్టం కన్నీటి పాలైంది. జిల్లాలో 12 మండలాలలో తుఫాను ప్రభావంతో ముఖ్యంగా వరి, పత్తి పంట కు నష్టం జరిగింది. పత్తి పంట పత్తి ఏరుతున్న సమయంలో ఈ వర్షాలకు పత్తి బుగ్గలు బలంగా కొడుతున్న వర్షానికి అది కారి నేలపై పడి నష్టం జరిగింది.ఆట్లాగే వానలకు నల్లగా మారి రైతు కు నష్టం వాటిల్లితుంది. అట్లాగే వరి పంటలు కోత వచ్చిన సమయంలో వరి పంట తడిసి నీటిలో వంగి వడ్లు మొలకెత్తి రైతుకు నేల పాలై తీరని గుండె కోత మిగిల్చింది. జిల్లాలో ఈ ఖరీఫ్ కు 44 వేల 396 హెక్టార్ల వరి పంట సాగయింది. పత్తి 98 వేల 250 ఎకరాల సాగు చేశారు. ఈ తుఫాను ప్రభావంతో జిల్లాలో ఎంత పంట నష్టం జరిగిందనేది వ్యవసాయ అధికారులు అంచనా వేయవలసి ఉంది. జిల్లా వ్యాప్తంగా అకాల వర్షానికి నష్టపోయిన పంటను అధికారులు అంచన వేసే పనిలో ఉన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటి పాలు అవడంతో రైతన్న గుండె బరువెక్కింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాల్లో తుఫాన్ తో కొన్ని మండలాల్లో మదేవపూర్, మల్హార్, గణపురం, రేగొండ మండలం లో ఎక్కువ వరి, పత్తి పాక్షికంగా పంటలు దెబ్బతిన్నాయి. పంట కోసం చేసిన అప్పులు కట్టలేక అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. ఇలాంటి తరుణంలో రైతులకు జరిగిన పంట నష్టాన్ని ప్రభుత్వం వెంటనే అంచనా వేసి ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

**జిల్లాలో నమోదైన వర్షపాతం**

జిల్లాలో తుఫాను ప్రభావంతో భూపాలపల్లి జిల్లా లోని 12 మండలాల వర్షపాత నమోదు ఈ విధంగా ఉంది. భూపాలపల్లి 61.4, గణపురం32.8, రేగొండ87.0, చిట్యాల71.2, 70.6, మొగుళ్లపల్లి 83.4, మలహర్ 112.6, కాటారం 93.4, మహాదేవపూర్ 69.2, మహా ముత్తారం 58.2, పలిమల 79.8 టోటల్ 819 ఎంఎం పడగ జిల్లాలో అవరేజీ గా 74.5 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షాలతో వరి, పత్తి పంటలు నేలకొరిగాయి.

**జిల్లాలో పంట నష్టం జరగలేదు**

జిల్లా లో తుఫాను ప్రభావం తో జిల్లా లో ఏలాంటి పంట నష్టం వాటిల్లలేదు.ఈ తుఫాను కేవలం ఉమ్మడి వరంగల్ జిల్లాలో హన్మకొండ ప్రాంతంలో ఎక్కువగా ఉంది.మా జిల్లా లో 12 మండలాల్లో ఏవోలతో మాట్లాడడం జరిగింది. జిల్లాలో 33 శాతం పైగా నష్టం జరితేనే రెవెన్యూశాఖ, వ్యవసాయ శాఖ సమన్వయంతో పంట నష్ట సర్వే చేస్తే పంట నష్టం వర్తిస్తుంది.కొంత శాతం జరిగి ఉండవచ్చు భారీ ఎత్తున పంట నష్టం జరగలేదు.

# మొంథా తుఫాన్ బీభత్సం



**ప్రజాపక్షం/నెక్కొండ:** మొంథా తుఫాన్ ప్రభావంతో నెక్కొండ మండలంలో వర్షం బీభత్సం సృష్టించింది. కాగా నెక్కొండ, నర్సంపేట, కేసముద్రం, చంద్రుగొండ పరిసర గ్రామాల వాగులు, వరదలతో చుట్టుముట్టి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. రహదారులు చెరువుల్లా మారిపోగా పలు గ్రామాల్లో ఇళ్లు కూలిపోయాయి. పనికర రైతులు వట్టివాగు వెంబడి సుమారు 500 ఎకరాలపైన పంట నీట మునిగిందన్నారు. పనికర గ్రామానికి చెందిన రైతులు బుర్ర సమ్మిరెడ్డి, సంజీవ, గర్నెపల్లి రాంరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రాజనర్సింహారెడ్డి, రేగుల ప్రతాప్‌రెడ్డి, పైండ్ల రాములు, మధు, లక్ష్మయ్య, కమలమ్మ, సింగం సమ్మయ్య, ఒగ్గుల దేవేందర్, ప్రభాకర్, దూదిపాల బాబు, బిక్షపతి, ఇనుగాల శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాజేందర్ రెడ్డి, గడ్డబోయిన కుమారస్వామి, కాశబోయిన కుమార్, కొత్త మోహన్‌రెడ్డి పంటలు పూర్తి నీటి మునిగాయి. పనికరకు చెందిన బుర్ర సమ్మిరెడ్డి సరోజన దంపతులు మాట్లాడుతూ.. నాలుగు రోజులైతే కోయాల్సిన పంట వట్టివాగులో కొట్టుపోయింది. పంట నష్టాన్ని అంచనా వేయడం కష్టమైందన్నారు. అధికారులు గ్రామాల్లో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని కోరారు.

## ఎంపిడిఓపై నిరాధార ఆరోపణలు సరికాదు

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల ఎంపీడీఓపై నిరాధార ఆరోపణలు సరికాదని మండల పంచాయతీ కార్యదర్శులు అన్నారు. రాయపర్తి మండల ఎంపీడీఓపై టైపిస్ట్ స్వప్న మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయడంపై గురువారం మండల పంచాయతీ కార్యదర్శులు స్పందిస్తూ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ.. ఎంపీడీఓ ఒక అధికారిగానే కాకుండా ఒక మంచి మనిషిగా మాపై ఆధారాభిమానాలు చూపించేవాడన్నారు. అలాంటి వ్యక్తిపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కరుణశ్రీ, సుమలత, లక్ష్మీదేవి, జయంతి, నర్సయ్య, శ్రీనివాస్, సత్యనారాయణ, పద్మనాభస్వామి, మహేందర్, రాకేష్, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## హాట్సాప్ పోలీస్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** హనుమకొండలో అకాల వర్షాలకు నీట మునిగిన కాలనీలకు పోలీస్ వ్యవస్థ తక్షణమే స్పందించి పునరావాసం కేంద్రాలను ప్రజలను తరలించడం జరిగింది. వరంగల్ కమిషనర్ ఆదేశాల మేరకు హనుమకొండ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ ఆధ్వర్యంలో ఎస్సై కిషోర్ మేరకు హనుమకొండ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ ఆధ్వర్యంలో ఎస్సై కిషోర్, సతీషు, కానిస్టేబుల్ సిబ్బంది ఎక్కడ ఇబ్బంది ఏర్పడితే అక్కడికి వెళ్లి కాలనీలో నీట మునిగిన ప్రజలను చేసే ట్రాక్టర్స్ ద్వారా, జెసిపిల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది. ప్రజలు, స్థానికులు పోలీసులకు సేవలకు హ్యాట్సాఫ్ చెప్పడం జరిగింది.

## చెట్టు కొమ్మ విరిగి విద్యుత్తుకు అంతరాయం

**ప్రజాపక్షం/నూగురువెంకటాపురం:** వెంకటాపురం మండలంలో హెచ్ పి గ్యాస్ గోడం వద్ద పెద్ద మర్రి చెట్టు కొమ్మ గురువారం ఉదయం విరిగిపడటంతో విద్యుత్ సరఫరా దెబ్బతింది. ఉదయం 8గంటల సమయంలో జరిగిన ఈ ఘటనతో మండల కేంద్రం విద్యుత్ పూర్తిగా నిలిచిపోయింది. చెట్టు కొమ్మ నేరుగా విద్యుత్ లైన్లపై పడటంతో లైన్లు దెబ్బతిన్నాయి. ఫలితంగా గ్రామంలోని ఇళ్లు, దుకాణాలు విద్యుత్ లేక ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. విద్యుత్ లేకపోవడంతో వ్యాపారులు కార్యకలాపాలు నిలిపివేయాల్సి వచ్చింది. సమస్య తీవ్రత దృష్ట్యా, గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది వెంటనే స్పందించి చెట్టు కొమ్మలను తొలగించారు. విద్యుత్ శాఖ అధికారులు ఘటనాస్థలానికి చేరుకొని మరమ్మత్తు పనులను వేగవంతం చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యుత్ నిలిచిపోవడంతో అధికారులు పునర్ధించే పనిలో ఉన్నారు. రాత్రి సమయనికి విద్యుత్ సరఫరా అందించేలా చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ అధ్యక్షులు జారతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మార్కెట్‌లో మరణించిన 20 మంది వ్యాపారస్తుల కుటుంబాలకు గురువారం ఆర్థికసాయం చేశారు. ఈ సందర్భంగా వర్తకసంఘం నాయకులు మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి మార్కెట్‌లో చనిపోయిన కుటుంబాలకు ఒక రోజు టెండర్ పెట్టి వచ్చిన డబ్బులను మరణించిన వ్యాపారస్తులు గుమస్తాలు , హమాలీ కార్మికులకు సహాయం చేయడం జరుగుతుందని అన్నారు. మార్కెట్‌లో ఉన్న వ్యాపారస్తులందరు ఒక రోజు టెండర్‌తో కొంత మంది వ్యాపారం చేసి వచ్చిన ఆదాయాన్ని ఆర్థిక సహాయంగా వ్యాపారస్తుల, గుమస్తా కుటుంబానికి 20వేల చొప్పున హామాలీ కార్మికులకు రూ. 10వేల చొప్పున ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి కొండా మురళీధర్‌రావు, మంత్రి కొండా సురేఖ ఆదేశంతో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ప్రధాన కార్యదర్శి గులాం సర్వర్ మున్నా, కార్పొరేటర్ చింతాకుల అనిల్, సోమిశెట్టి ప్రవీణ్, కాంగ్రెస్ టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ బాబు, కోశాధికారి మల్లూరి బాబురావు, గౌరవ సలహాదారులు ఎంఎ బాబు, కాసర్ల రాజు, పిన్న మల్లేశం, పర్శ వీరన్న, బొజ్జ శ్రీహరి, ఉగ్గే యుగేందర్, చేర్ల కుమార్, కొండా హరి, రాయిశెట్టి శ్రీనివాస్, హమాలీ కార్మికులు చీకటి కుమార్, సాంబయ్య, సారయ్య, రవి, మొగిలి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకునే భాధ్యత ప్రభుత్వానిదే

**ప్రజాపక్షం/నర్సంపేట :** మొంథా తుఫానుతో నష్టపోయిన రైతంగాన్ని ఆదుకునే భాధ్యత ప్రభుత్వనీదేనని, ఎకరానికి రూ.25 వేల పంట నష్ట పరిహారం చెల్లించాలని, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూరియా కొరతతోనే నష్టపోయిన రైతులను నిండా ముంచిన తుఫాను అని, నష్టపోయిన రైతులలో దైర్యం నింపనడానికి కనీసం క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లలేని దౌర్భాగ్య స్థితిలో ఉంది ఈ ప్రభుత్వమని విమర్శించారు. మార్క్ ఫెడ్, సీసీఐ కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించకపోవడంతోనే రైతులు పంటలను కోతకు వచ్చిన కూడా చెలలో ఉండటం వల్ల తుఫాను ప్రభావంతో ఇలాంటి నష్టాలు జరుగుతున్నాయని, దీనికి ప్రభుత్వమే పూర్తి భాధ్యత వహించాలన్నారు. అసమర్ధ పాలనలో అనేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, గత బిఆర్ఎస్ పాలనలో పంట నష్టపోయిన రైతును రెండు సార్లు స్వయానా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుకు దైర్యం నింపి ఎకరాకు 10000 పది వేల రూపాయల పంట నష్ట పరిహారాన్ని అందించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాలుగా అకాల వర్షాలతో పంటలు నష్టపోయినప్పటికీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారాన్ని అందించలేదని, నష్టపోయిన రైతులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని రైతుల పక్షాన ఎలాంటి పోరాటాలకైనా సిద్ధంగా ఉన్నామన్నారు.

## వర్షాలతో ప్రభలే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత




**ప్రజాపక్షం/ఖానాపూర్:** అధిక వర్షాలతో ప్రభలే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ జ్యోతి అన్నారు. మండలంలోని బుధరావుపేట సబ్ సెంటర్ పరిధిలోని మహాత్మా జ్యోతి బాపూలే రెసిడెన్షియల్ స్కూల్ వజినేపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించి స్కూల్ పిల్లలకు వైద్య పరీక్షలు చేసి సాధారణ జలుబు, దగ్గు, స్కిన్, ఎలర్జీ ఇతర ఆరోగ్య సమస్యలకు మందులు అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ తుఫాను ప్రభావం వలన విపరీతమైన వర్షాలు, చలికాలం మొదలైనందు వలన సాధారణంగా జలుబు, దగ్గు, జ్వరం, ఎలర్జీ వచ్చే అవకాశం ఉంటుందని కావున జాగ్రత్తగా ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, తినే ముందు తిన్న తర్వాత బాత్రూం యూస్ చేసిన తర్వాత సబ్బుతో హ్యాండ్ వాష్ చేసుకోవాలని, రూమ్ వెచ్చగా ఉండాలని నిండైన దుస్తులను ధరించాలని చెప్పారు. అపరిశుభ్రత వలన దోమలు, ఈగలు చేరుతాయని వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని తగిన జాగ్రత్తలు పాటించాలని విద్యార్థులకు ఆరోగ్య విద్య బోధించారు. ముఖ్యంగా దోమల వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు లాంటి వ్యాధులు వస్తాయని, కాబట్టి ఆ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆహారం, నీలు కలుషితం వలన టైఫాయిడ్, జాండీస్, వాంతులు విరేచనాలు వస్తాయని వేడి ఆహారం, పరిశుభ్రమైన నీరు తీసుకోవడం వలన, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత వలన ఎలాంటి వ్యాధులు ధరిచేరవని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్‌లు భాస్కర్, జ్యోతి, ఆశా జ్యోతి, స్కూల్ నర్సింగ్ ఆఫీసర్ శిరీష, సిక్ లీడర్స్ పల్లవి, అక్షయ, రిషిత, అక్షిత, నందిత, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు ఎత్తివేసే వరకు వామపక్షాల పోరాటం ఆగదు

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** ఆర్‌టిసి కార్మికులు, రైతుల పక్షాన నిలిచి ఉద్యమం చేసిన వామపక్ష నేతలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసే వరకూ వామపక్షాల పోరాటం ఆగదని వామపక్ష నేతలు సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి, మండల వెంకన్న గౌని ఐలయ్య అన్నారు. నల్ల చట్టాలు రద్దు చేయాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని వామపక్షాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేసిన పోరాటంలో భాగంగా గురువారం వామపక్ష పార్టీల నేతలు మహబూబాబాద్ కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ కూడా కేసీఆర్ లానే నియంతలా వామపక్ష పార్టీలపై కేసులు పెట్టారని ప్రజల పక్షాన నిలిచి ఉద్యమాలు చేసే వారిపై ఎన్ని కేసులు పెట్టినా, అంతిమ విజయం వామపక్షాలదే అన్నారు. వామపక్షాలు తలుచుకుంటే ప్రభుత్వాలు కూలిపోతాయని వారు హెచ్చరించారు. కోర్టుకు హాజరైన వారిలో వామపక్ష పార్టీల నేతలు బి అజయ్ సారధి రెడ్డి, తమ్మెర విశ్వేశ్వరరావు, నల్లు సుధాకర్ రెడ్డి, ఆకుల రాజు, గుణగంటి రాజన్న, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, ఉన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/ఖానాపూర్:** మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న వరి పొలాలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు, ఏఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబులతో కలిసి వ్యవసాయాధికారి భోగ శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట నష్ట ప్రాథమిక సర్వే నివేదికలను ప్రభుత్వానికి పంపి, ప్రభుత్వ ఆదేశానుసారం రైతు వారి సర్వే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, రైతులు అధైర్య పడొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్ రావు, సాంబయ్య, మారబోయిన రాములు, పాల్గొన్నారు.

## గ్రామాల్లో వైద్య శిబిరాలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** మండలంలోని రెడ్లవాడ, అలంఖానిపేట, నెక్కొండలోని నందమూరి నగర్‌లో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సీజనల్ మెడికల్, హెల్త్ క్యాంపులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రకాష్, డాక్టర్ తన్వీర్ రహీలా, డాక్టర్ సుమన్, వైద్యాధికారి అఖిల్ గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితిని వైద్య బృందంచే పరిశలించి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందచేశారు. ఐదు సబ్ సెంటర్ల పరిధిలో ఇంటింటి హెల్త్ సర్వేలు, ఎన్‌సీడీ స్క్రీనింగ్, హైరిస్క్ గర్భిణీలు, ఈడీడీ కేసులు, వృద్ధుల ఆరోగ్య పర్యవేక్షణ కార్యక్రమాలు చేపట్టారు.

## తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాపక్షం/నెక్కొండ:** మొంథా తుఫాన్ కారణంగా నెక్కొండ మండలంలో వరి, మొక్కజొన్న, పత్తి ఇతర పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లిందని సీపీఐ మండల కార్యదర్శి కంది చెన్నకేశవులు తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తుఫాన్ కారణంగా నష్టపోయిన పంటలను సర్వే చేసి రైతులకు ఒక ఎకరానికి రూ. 30 వేలు నష్టపరిహారం అందించాలని కోరారు. మార్కెట్ యార్డులో, కల్లాల్లో తడిసిన ప్రతీ గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు ఆత్మ గౌరవాన్ని కాపాడే విధంగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని చెన్నకేశవులు విజ్ఞప్తి చేశారు.

## తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలో బుధవారం ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి బానాజీ పేట, కన్నయ్యపల్లి గ్రామాలలో ఐకేపీ సెంటర్లలో రైతులు పోసిన వరిధాన్యం రాసులు నీటపాలు కాగా గురువారం రైతులు నష్టపోయిన వరిధాన్యాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు స్వయంగా వెళ్లి పరిశీలించడం జరిగింది. ఎమ్మెల్యే కడియంతో మాట్లాడి వెంటనే పనులయ్యే విధంగా చూస్తానని గ్రామస్థులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవిగౌడ్, కాంగ్రెస్ నాయకులు రవి, శ్రవణ్‌కుమార్, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వరద నీటిలో కొట్టుకు పోయిన ప్రేమికులు

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** మండలంలోని కోణాచలం శివారులో గల బోళ్ల మత్తడి వద్ద బుధవారం కురిసిన భారీ వర్షాలకు వరద నీటిలో ప్రేమికుల జంట గల్లంతు కావడంతో యువకుడు ప్రాణాపాయ స్థితిలో నుండి బయటపడిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేటకు చెందిన బక్క శ్రావ్య, హైదరాబాద్‌కు చెందిన బరిగల శివకుమార్ ప్రేమలో పడడం జరిగిందని వారు హైదరాబాద్ నుంచి బైక్‌పై వరంగల్‌కు వస్తున్న క్రమంలో కోణాచలంలో స్నేహితుని ఇంటికి వెళ్దామనుకుని వస్తున్న క్రమంలో బోళ్ల మత్తడి వరద వద్ద ఉధృతికి యువతీ, యువకులు కొట్టుకు పోగా యువకుడు చెట్టు సహాయంతో అర్ధ రాత్రి బయటకు రాగా యువతి కోసం గాలించినా దొరకకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే ఎస్ఐతో పాటు సిబ్బంది, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు రాత్రి వేళలో వెతికినా కనపడక పోవడంతో గురువారం ఉదయం కూడా వెతికినా అమ్మాయి దొరకకపోవడంతో యువకునికి చెందిన



పల్సర్ బైక్ దొరికిందని తెలిపారు. సంఘటనా స్థలానికి వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రామారావు ఎన్డీఆర్ఎఫ్ బందాలతో వెతికినా యువతి ఆచూకి దొరకకపోవడంతో తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల వైఫల్యం స్పష్టం

**ప్రజాపక్షం/కాజీపేట :** మొన్నటి భారీ తుఫాన్ వర్షం కారణంగా వరంగల్ నగరం లోని అనేక ప్రాంతాలు జలమయమయ్యాయని, ముఖ్యంగా హంటర్ రోడ్, బొందివాగు పరిసర ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాల కారణంగా వర్షపు నీరు నిలిచి, రాకపోకలకు తీవ్ర



అంతరాయం ఏర్పడిందని సీపీఐ నాయకులు అన్నారు. ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి అదనంగా 56 కి.మీ.లు తిరిగి ప్రయాణించాల్సి వచ్చిందని, ఇది సాధారణ ప్రజల జీవనంపై తీవ్రమైన ప్రభావం చూపుతోందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులకు కారణం రాజకీయ పాలకుల నిర్లక్ష్యం, అలాగే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల అవగాహన లోపమే కారణమని సి.పి.ఐ కాజీపేట మండల సమితి మండిపడింది. సమయానికి ముందస్తు చర్యలు తీసుకొని డ్రయినేజ్ వ్యవస్థను మెరుగుపరిచి ఉంటే, ఈ స్థాయి నష్టం తలెత్తేదే కాదని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ప్రజల పట్ల బాధ్యత చూపడంలో పాలకవర్గం పూర్తిగా విఫలమైందని వారు అన్నారు. మండల పరిధిలోని న్యూశాయంపేటలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్,సిపిఐ కాజీపేట మండల సహాయ కార్యదర్శి వేల్పుల సారంగపాణి యాదవ్,సీనియర్ నాయకుడు మునిగాల బిక్షపతి,ఎఐఎస్ఎఫ్ మండల ఇంచార్జ్ వేల్పుల చరణ్,నాయకులు మద్దెల శ్రీనివాస్ గౌడ్, అలాగే స్థానికులు కోడం సురేష్, రఘు, దేవేందర్, రాజు, రమేష్ తదితరులు ప్రభావిత ప్రాంతాలను సందర్శించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

## నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం జూబ్లీహిల్స్ అసెంబ్లీ పరిధి 94వ డివిజన్ షేక్పేట లోని 35, 36, 37, 38 పోలింగ్ బూత్(హజీజ్ బాగ్, అరవింద్ నగర్ కాలనీ)లలో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుసేని తదితరులతో కలిసి గల్లీ గల్లీ కలియ తిరుగుతూ, కరపత్రాలు పంచుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ కొనసాగుతుందన్నారు. ముఖ్యంగా మైనారి



టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి హక్కులను కాపాడేందుకు తమ ప్రభుత్వం ఎప్పుడు ముందు వరుసలోనే ఉంటుందన్నారు. తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల వారిని సమానంగా చూసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ప్రజలకు మంచి పనులు చేసి ఓట్లు అడుగుతున్నామని, ప్రజలను మరోసారి మోసం చేసేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. బడుగు, బలహీన వర్గానికి చెందిన సోదరుడు నవీన్ యాదవ్ కు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే, అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా చేస్తాడని ఎమ్మెల్యే అన్నారు.

## రోడ్లు తెగిపోవడంతో ఎక్కడి ప్రయాణికులు అక్కడే

**ప్రజాపక్షం/వేలేరు:** బుధవారం వేలేరు మండలంలో విపరీతంగా కురిసిన మొంథ తుఫాన్ ప్రభావంతో వివిధగ్రామాల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవ్వడమే కాకుండా ఇండ్లు కూలి పోయి నిరాశ్రయులైన వారు, మూగజీవాలు చనిపోయి బాధ పడుతున్నవారు, చేతికందిన పంట నోటి కందకుండా ధ్వంసం అయిన వారి బాధలు వర్ణనాతీతంగా ఉంది, అలాగే రోడ్లు తెగి పోవడంతో



ఎక్కడి ప్రయాణీకులు అక్కడే తమగమ్యస్థానాలకు చేరకుండా ఉండిపోయి మిన్నకుండి పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అలాగే మిషన్ భగీరథ పైప్‌లైన్లు, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ స్థంభాలు డామేజ్ అవ్వడమేకాకుండా మూగజీవాలపై ఆధార పడిజీవనం కొనసాగిస్తున్న వారిమూగజీవాలు మృతి చేందిన వారి ఆర్తనాదాలు అగమ్య గోచరంగా ఉంది, ఆరుగాలం కష్టపడి రే యింబవల్లు కష్టపడి లక్షలాధి రూపాయల పెట్టుబడులు పెట్టి నోటికాడికి వచ్చిన పంటలు చేతికి అందే సమయంలో వర్ష భీభత్సానికి ధ్వంసం అయిన రైతుల గోడులు పట్టించుకునేదెవ్వరని బాధిత రైతులు తమ వేధన నువెల్ల బుచ్చుతున్నారు. తుఫాన్ బాధితులను ఆదుకోవాలి. సిపిఐ వేలేరు మండల కార్యదర్శి గడ్డమీది శంకరయ్య బుధవారం కురిసిన వర్షానికి వేలేరు మండలం అతలాకుతలం అయ్యిందని సిపిఐ వేలేరు మండలకార్యదర్శి గడ్డమీది శంకరయ్య అన్నారు. వందలాది ఎకరాల పంట చేతికి వచ్చి వర్షానికి డామేజ్ కావడంతో లభోదిభోమని వేదుకుంటున్న సంధర్భాలు చూస్తుంటే హృదయ విదారకంగా ఉందని ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి బాధితులను ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి గడ్డమీది శంకరయ్య కోరుతున్నారు.

## గోదావరి హారతి నిర్వహణకు ప్రత్యేక వేదికల ఏర్పాటు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం సరస్వతీ పుష్కర ఘాట్ వద్ద ప్రతిరోజు నిర్వహిస్తున్న గోదావరి హారతి కార్యక్రమాలలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసే విధంగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక హారతి వేదికలను ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం పుష్కర ఘాట్ వేదికగా నిర్వహిస్తున్న గోదావరి హారతి కార్యక్రమాలను ఇకముందు కాశీ తరహాలో ఏడు ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేసి హారతి కార్యక్రమాలను నిర్వహించేందుకు ఆలయ అధికారులు కార్యాచరణ చేపట్టారు ప్రత్యేక వేదికల ద్వారా ఏర్పాటు చేసే గోదావరి హారతి కార్యక్రమాలు భక్తులు ఆధ్యాత్మిక తన్మయత్వం చెందేలా ఏర్పాటు చేసేందుకు ఆలయ అధికారులు కసరత్తు ప్రారంభించారు.

## హల్దీ వేడుకల్లో బడే నాగజ్యోతి

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో రాజుపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా యూత్ నాయకులు అనిల్ పెళ్లి వేడుకల్లో మొదటి ఘట్టం హల్దీ వేడుకల్లో గురువారం హాజరైన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి జగదీష్ దంపతులు అనంతరం హల్దీ వేడుకల సందర్భంగా నాగ జ్యోతి మాట్లాడుతూ, పెళ్లి కొడుకు (వరుడు) అనిల్ జీవితంలో కొత్త అధ్యాయం ఆరంభిస్తున్న ఈ సుందర క్షణంలో మా ఆశీస్సులు అందజేయడం ఎంతో ఆనందంగా అనిపించింది. ఇలాగే జీవితాంతం సంతోషం ఆరోగ్యం ఐశ్వర్యం నిండిన జీవితం గడపాలని మనస్ఫూర్తిగా మా కుటుంబం తరపున కోరుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, కర్రీ శ్యాంబాబు, యడ్లపల్లి నర్సింహారావు, చదలవాడ సాంబశివరావు, నాగ బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి కొమరం సిద్దు పాల్గొన్నారు.

## పరమ పవిత్రం కార్తీక మాసం

**ప్రజాపక్షం/గణపురం:** కార్తీక మాసం ఎంతో పరమ పవిత్రమని భూపాలపల్లి అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా గురువారం గణపురం మండల కేంద్రంలోని కోటగుళ్లలోని గణపేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అడిషనల్ కలెక్టర్ ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరుని వద్ద కార్తీక దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం కూడా కోట గుళ్లలో కార్తీక పూజలు నిర్వహించామని ఈ సంవత్సరం కూడా స్వామివారిని దర్శించుకున్నామన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆమె వెంట ఎంపీఓ శ్రీనివాస్ తదితర పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## తుఫాన్‌కు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మొంథ తుఫాన్ వల్ల నష్టపోయిన పత్తి వరి రైతులను ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లం కొండ వెంకటేష్ డిమాండ్ చేశారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామాలలో సీపీఎం బృందం పత్తి, వరి ఐకేపీ సెంటర్లలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఐకేపీ సెంటర్లలో తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వ అధికారులు కొనుగోలు చేయాలని వారికి తగినటువంటి వరిధాన్యం సంచులను వెంటనే అధికారులు అందించి కొనుగోలు చేయాలన్నారు. నేలకొరిగిన పంటలను వ్యవసాయ అధికారులు సందర్శించి అంచనా వేసి తగిన నష్టపరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాములు, ఎల్లయ్య, బలరాములు, అశోక్, సమ్మయ్య, బాలరాజు, రవీందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతానికి గుర్రై గేదె మృతి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల కేంద్రానికి చెందిన ఉప్పల అంజయ్య గేదె మర్రి పట్టాభి రాంరెడ్డి వ్యవసాయ భూమిలో మేత మేసుకుంటూ వెళ్లి గాడిలో ఉన్న నీళ్లను తాగడానికి వెళ్లగా ప్రమాదవశాత్తు ఆ పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తగిలి విద్యుద్ఘాతానికి గుర్రై మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న మండల పశువైద్యాధికారి స్వర్ణ శిల్ప, విద్యుత్ లైన్‌మెన్ నరసయ్య, అశోక్ సంఘటన స్థలాన్ని పరిశీలించి రైతుకు ప్రభుత్వం ద్వారా తగిన న్యాయం చేస్తామని వెల్లడించారు.

## రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** నేడు అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించే జాతీయ ఐక్యత దినోత్సవం, సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. నేడు అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించే రన్ ఫర్ యూనిటీ కార్యక్రమానికి యువత, ప్రజలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కోరారు.

## కోటగుళ్ల శిల్ప సంపద అద్భుతం

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలం కేంద్రం లోని కాకతీయులు నిర్మించిన కోట గుళ్ళ శిల్ప సంపద ఎంతో అద్భుతమని భూపాలపల్లి ఆర్డీవో రవి అన్నారు. కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారిని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటిసారి ఆలయాన్ని సందర్శించడం జరిగిందని కోటగుళ్ళ ఆలయం రామప్పను పోలిన విధంగా ఉందన్నారు. మరోసారి ఆలయాన్ని సందర్శిస్తానని ఈ సందర్భంగా అన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి తదితరులున్నారు.

## నేడు పెద్దంపేటలో పౌరహక్కుల దినోత్సవం

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** నేడు మండలంలోని పెద్దంపేట గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రామారావు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 2025 వ సంవత్సరం అక్టోబర్ మాసమునకు గాను ఉదయం 9 గంటలకు పెద్దంపేట గ్రామ పంచాయితీ ఆవరణలో పౌరహక్కుల దినోత్సవం జరుపుతున్నట్లు తెలిపారు.షెడ్యూల్ కులాలు తెగలు,కులాలపై అంటరానితనం,అస్పృశ్యత,వివక్షత ఉన్నచో వాటిపై చర్చ,నిర్మూలన చట్టపరమైన చర్యలు తీసుకొనుటతో పాటు వారికి గలహక్కుల పై అవగాహన కల్పించుటకు నిర్వహిస్తున్న పౌరహక్కుల దినోత్సవానికి సకాలంలో హాజరు కావాలని కోరారు.

# మానవత్వం చాటిన శ్రీ బాలాజీ పరపతి సంఘం సభ్యులు

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భయ్యా సదానందకు శ్రీ బాలాజీ పరపతి సంఘం సభ్యులు మానవత్వ దృక్పథంతో చికిత్స నిమిత్తంఅతని కుటుంబ సభ్యులకు 40వేల రూపాయలను అందజేసారు. వివరాల్లోకి వెళితేహనుమ కొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలో తన స్నేహితుడి టైలర్ షాపులో ఆకస్మాత్తుగా మంటలు తలెత్తడంతో ఎలాగైనా సహాయం చేయాల నే తత్వంతో టైలర్ మిషన్లను బయటపెడుతున్న సమయంలో ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలి ప్రమాదానికి గురైనభయ్యా. సదానందంవరంగల్ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న హసన్ పర్తి శ్రీ బాలాజీ పరపతి సంఘం సభ్యులు మానవత్వ దృక్పథంతో చికిత్స నిమిత్తం 40 వేల రూపాయలను గురువారం అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా భయ్యా సదానందం త్వరగా కోలుకొని అతని కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో, స్నేహితులతో ఆరోగ్య జీవితాన్ని గడపాలని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామిని, పెద్దమ్మ తల్లి దేవతలను వేడుకుంటున్నట్లు సంఘం అధ్యక్షుడు పిట్టల కుమారస్వామి, పాపి శెట్టి



శ్రీధర్, పాపిశెట్టి వెంకటేశ్వర్లు, అరెల్లి వెంకటస్వామి, ఎలుక రాజు సదానందం, కోడెల మురళి, గౌరీశెట్టి కృష్ణమూర్తి, పుల్ల దుర్గారావ్, పెద్దమ్మ శ్రీనివాస్, గోప రాజు ఉదయ్ కుమార్ లు తెలిపారు.

## కార్తీక వనభోజనాలకు మంత్రి సురేఖకు ఆహ్వానం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** నవంబర్ 16న జరుగనున్న ఓరుగల్లు ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జాతీయుల కార్తీక వన భోజనాలకు ముఖ్య అతిథులుగా రావాలని కోరుతూ రాష్ట్ర దేవాదాయ,అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖను ఆహ్వానించినట్లు తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం హనుమకొండ రాంనగర్ లోని మంత్రి కొండా సురేఖ నివాసంలో కలిసి ఆహ్వాన పత్రాన్ని అందించినట్లు తెలిపారు. విశ్వబ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక వనభోజనాల సమ్మేళనానికి తప్పకుండా హాజరవుతానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.కృష్ణమాచార్యులు రచించిన ఆచార్య నాగార్జున విశ్వబ్రహ్మ,విశ్వ శిల్పి రామప్ప గ్రంథాలను మంత్రికి అందించారు.మంత్రిని కలిసిన వారిలో సంఘ రాష్ట్ర కార్యదర్శి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,నాగ సోమేశ్వరాచారి,వీరన్న తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ నిబంధనల మేరకే మద్యం విక్రయాలు జరపాలి

**ప్రజాపక్షం/మరిపెడ :** ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ద్వారా లక్కీ డ్రా ద్వారా మరిపెడ మున్సిపాలిటీలోని ఐదు షాపులు దక్కించుకున్న నూతన వ్యాపారులు మద్యం అమ్మకాలను ఎమ్మార్పీ ధరలకు ప్రభుత్వ నిబంధనలకు లోబడి మాత్రమే వ్యాపారాలను కొనసాగించాలని సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు. షాపులు దక్కించుకున్న యజమానులు లేదా షాపులు కొనుగోలు చేసిన యజమానులు ఆ మొత్తాన్ని రాబట్టుకోవడానికి ప్రభుత్వ నిబంధనలకు ఉల్లంఘించి అధిక ధరలకు మద్యం విక్రయించి ఈ ప్రాంతంలో వ్యాపారాలను కొనసాగించాలని అనుకొంటే ప్రజలను ఆర్థిక దోపిడీకి గురిచేసినట్లయితే ప్రజా పోరాటాలను కొనసాగించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న, పాల్గొన్నారు.

## విద్యాత్ అంతరాయం నివారణకు సిబ్బంది శ్రమ

**ప్రజాపక్షం/నెక్కొండ:** మొంథా తుఫాన్ ప్రభావంతో నెక్కొండ మండలంలో చెట్లు కూలిపోవడంతో విద్యుత్ సరఫరా తీవ్రంగా దెబ్బతింది. పత్తిపాక సబ్ స్టేషన్ సమీపంలోని గుట్టపై పిడుగు పడటంతో 33 కేవీ లైన్ దెబ్బతిని విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కోసం అధికారులు అత్యవసర చర్యలు చేపట్టారు. నర్సంపేట డీఈ లింగయ్య మార్గదర్శకత్వంతో ఏడీఈ బిక్షం, ఏఈ హరినాథ్ బృందాలు నిరంతరం పనిచేస్తూ లైన్ మరమ్మతు పనులు కొనసాగిస్తున్నాయి.విరిగిన స్తంభాల నష్టం గురించి ఉన్నతాధికారులకు తెలియచేస్తామన్నారు.


## మునిగిన కాలనీలలో యూత్ కాంగ్రెస్ సహాయక చర్యలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలో మొంథా తుఫాన్ ప్రభావంతో నిన్న కురిసిన అకాల వర్షాల కారణంగా పలు కాలనీలు నీట మునిగాయి. ఈ నేపథ్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు హన్మకొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు డోలే సాగర్ నేతృత్వంలో యూత్ కాంగ్రెస్ నాయకులు క్షేత్రస్థాయిలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. వర్షం కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఆహారం, తాగునీరు, అవసరమైన సహాయ సామగ్రిని అందజేస్తూ ప్రజలతో మమేకమవుతూ సమస్యలను తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కార చర్యల కోసం ఎమ్మెల్యే నాగరాజు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు తీసుకుంటున్నారని యూత్ నాయకులు తెలిపారు. ఈ నీట మునిగిన కాలనీల ప్రజలు ఎవరు ధైర్య పడొద్దు అని ఏమైనా సమస్యలు తలెత్తితే డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి చేస్తే నెంబర్ కి కాల్ చేస్తే వ్యక్తిగత సహాయక సిబ్బంది మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహాయక చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తారని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు.



## సహజ ఉత్పత్తుల వాడకం ఆరోగ్యానికి శ్రీరామరక్ష

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** గోఆధారిత, సహజ సిద్ధంగా పండించన ఉత్పత్తుల వాడకం మన ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని సామాజికవేత్త మిల్లెట్ ప్రమోటర్ నిమ్మల శ్రీనివాస్ అన్నారు. నవంబర్ 1, 2 తేదీల్లో (శని , ఆదివారాలు )పబ్లిక్ గార్డెన్ నేరెళ్ల వేణుమాధవరావు కళా ప్రాంగణంలో నిర్వహించే న్యాచురల్, సేంద్రియ రైతుల సంతకు సంబంధించిన వివరాలతో కూడిన గోడపత్రికలను సంత ముఖ్య నిర్వాహకులు భయ్య సారయ్య, చిన్నాల అనిత తదితరులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. సారయ్య మాట్లాడుతూ జిల్లాలో సేంద్రీయ వ్యవసాయం చేస్తున్న రైతులు పండించిన ఉత్పత్తులను నగర ప్రజలకు పరిచయం చేయటం ఈ సంత ముఖ్య ఉద్దేశమని ఈ రెండు రోజులపాటు ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. మహిళా రైతు చిన్నాల అనిత మాట్లాడుతూ ఉదయం 7:00 నుండి రాత్రి 7 గంటల వరకు ఈ సొంత నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రికార్డ్ మిల్లెట్ హబ్ అధ్యక్షులు కుసుమ సురేష్, కృష్ణ ప్రసాద్ శివరంజని దంపతులు తదితరులు పాల్గొన్నారు.



## కుడా భూముల వేలం ఆపివేయాలని ఎమ్మెల్యేకు వినతి

**ప్రజాపక్షం/హనుమకొండ :** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుడా భూముల అమ్మకాలకై నవంబర్ 3న జరుగు వేలం పాటను విరమించుకోవాలని, ప్రభుత్వ స్థలాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ జిల్లా వామపక్ష పార్టీల ప్రతినిధి బృందం వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. అనంతరం వామపక్ష పార్టీల హనుమకొండ జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి సిపిఐ, జి. ప్రభాకర్ రెడ్డి సిపిఐ(ఎం), ఎనరెడ్డి హంసరెడ్డి ఎంసిపిఐ(యు), కౌడగాని శివాజీ ఆర్ ఎస్ పి మాట్లాడుతూ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) నగర అభివృద్ధికి నిధులు లేవని హనుమకొండ పట్టణం బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ వెనక వైపు గల 2 ఎకరాల 34 గుంటల ప్రభుత్వ భూమిని నవంబర్ 03వ తేదీన బహిరంగ వేలం వేసి దాని ద్వారా వచ్చే ఆదాయంతో ఈ నగరాన్ని అభివృద్ధి చేస్తామని ప్రకటించడాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వ భూమిని అమ్మి వచ్చిన ఆదాయంతో నగరాన్ని అభివృద్ధి చేస్తామని, అందంగా ముస్తాబు చేసి నగర సుందరీకరణ చేస్తామని, బహుళ జాతి కంపెనీలు ఈ భూమిని కొనుగోలు చేసి ఇక్కడ తమ వ్యాపార లావాదేవీలు ప్రారంభిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రభుత్వం వాదించడం సరైంది కాదన్నారు. కుడాకు ఆదాయం కావాలనుకుంటే ప్రభుత్వ భూములను అభివృద్ధి చేసి లీజుకు ఇవ్వడం ద్వారా, వ్యాపార సముదాయాలు, మల్టిప్లెక్స్ లను కట్టించి అద్దెకు ఇవ్వడం ద్వారా కుడా సంస్థ తన ఆదాయ మార్గాలను పెంచుకోవచ్చున్నారు. తెలంగాణ రాష్ట్రానికి రెండవ రాజధానిగా ఉన్న గ్రేటర్ వరంగల్ మహానగరం అభివృద్ధి చేయాలంటే అనేక మార్గాలు ఉన్నాయి. ఈ ప్రతినిధి బృందంలో వామపక్ష పార్టీల నాయకులు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ ఎ స్టాలిన్, ఏదునూరి వెంకట్రాజం, కొట్టేపాక రవి, అలువాల రాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.చుక్కయ్య, బోట్ల చక్రపాణి, గొడుగు వెంకట్, మంద సంపత్, యంసీపీఐ(యు) రాష్ట్ర నాయకులు కర్ర రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కెయుకు చేరుకున్న టిపిఎస్ఎం బస్సు యాత్ర

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఎంజాయి పేరుతో గంజాయి వద్దు బస్సు కళాజాత గురువారం కాకతీయ యూనివర్సిటీకి వచ్చింది. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రంతో కళా బృందం, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కె. శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్, హనుమకొండ జిల్లా కార్యదర్శి బాషబోయిన ప్రజానాట్యమండలి పల్లె నర్సింహ కళాబృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టే పాక రవి, కళాకారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్‌ను సందర్శించిన జెసి పింకేష్‌కుమార్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ లోని రేడియాలజీ విభాగాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పర్మార్ పింకేష్‌కుమార్ గురువారం సందర్శించడం జరిగింది. వారి వెంట డీఆర్డీవో, డీపీఎం, పీఆర్ ఏఈ, ఆర్ఎంఓ, తదితరులున్నారు.

## పంట నష్టపోయిన రైతులకు సూచనలు చేసిన వ్యవసాయశాఖ అధికారులు

**ప్రజాపక్షం/కొడకండ్ల:** మొంథ తుఫాన్ అనంతరం పంటల స్థితిగతులను అంచనా వేయడం కోసం పాలకుర్తి వ్యవసాయ సహాయ సంచాలకుడు పరుశరాం ఆధ్వర్యంలో మండల వ్యవసాయాధికారి కె విజయ్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు నవ్య, సరిత, ప్రియాంక, తదితరులు మొండ్రాయి, రామవరం, కొడకండ్ల, రంగాపురం, నర్సింగాపురం గ్రామాలను సందర్శించారు. వారు పంటల పరిస్థితిని పరిశీలించారు. వర్షాల వల్ల పొలాలలో నీరు నిల్వ ఉండకూడదని, కాలువలు, డ్రైయినేజీ మార్గాల ద్వారా నీటిని తొలగించాలన్నారు. వర్షాలు ఆగిన తర్వాత రెండు రోజులలోపు పొలాలను సందర్శించి నీటి మట్టాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలో బుధవారం ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి రఘునాథపల్లి, వెల్ది, అశ్వరావుపల్లి, మాదారంతోపాటు వివిధ గ్రామాలోల ఆరుగాలం శ్రమించి వరి పంట వేసిన రైతులు పంట పొలాలల్లోకి నీరు వచ్చి చేరడంతో చేతికొచ్చిన పంట చేజారి రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. పంట నష్టంపై స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవ తీసుకుని మండలంలో నష్టపోయిన రైతుల వివరాలు వ్యవసాయ అధికారుల ద్వారా సేకరించడంతోపాటు పంట నష్టాన్ని అంచనా వేయించి ప్రభుత్వం రైతులకు నష్ట పరిహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

## మానవత్వంతో ప్రయాణికులకు భోజన సదుపాయం కల్పించిన జగదీష్

**కేసముద్రం/ప్రజాపక్షం:** బుధవారం కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరదలకు చిక్కుకున్న ప్రయాణీకులకు ఆపన్నహస్తం అందించారు కేసముద్రం(వి)కు చెందిన తొనుపునూరి జగదీష్. మొంథా తుఫాన్ వల్ల వచ్చిన వరదలకు కేసముద్రం(వి) దర్గా దగ్గర చెరువు అలుగు పోయడంతో ప్రధాన రహదారి పైనుండి రాకపోకలు నిలిచిపోయాయి. సాయంత్రమైనా వరద తీవ్రత తగ్గకపోవడంతో ఆర్టీసి బస్సులను సమీపంలోని హెచ్‌పి పెట్రోల్ బంక్ లో నిలిపారు. అందులో గల సుమారు 30 మంది ప్రయాణీకులకు ఆర్టీసి కండక్టర్‌గా పనిచేస్తున్న తొనుపునూరి జ్యోతిరాణి సూచన మేరకు తన భర్త అయిన తొనుపునూరి జగదీష్ ప్రయాణీకులకు భోజనం కల్పించి స్వయంగా వడ్డించారు. దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన తమకు భోజనం సదుపాయం కల్పించిన తొనుపునూరి జగదీష్ దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. ఆపద సమయంలో మానవత్వంతో సహకరించిన జగదీష్, దొనికల రాజు, జావీద్‌లను కేసముద్రం సెకండ్ ఎస్ఐ నరేష్ అభినందించారు. వీరితో పాటు కానిస్టేబుల్ రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రూప్ సభ్యురాలు రాయడం, చదవడం నేర్చుకోవాలి

## సీఆర్పీలు ఎండి జమీల బేగం ,సయ్యద్ అమీనా



**ప్రజాపక్షం/నర్సాపూర్** : మహిళా సంఘాల సభ్యులు ప్రతి ఒక్కరు రాయడం, చదవడం నేర్చుకోవాలని వరంగల్ సీఆర్పీలు ఎండి జమీల బేగం, సయ్యద్ అమీనా లు అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని మండల సమైక్య సమావేశ మందిరంలో మహిళా సంఘాల సభ్యులకు అడల్ట్ ఎడ్యుకేషన్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వరంగల్ సీఆర్పీలు జమీల బేగం, సయ్యద్ అమీనా లు హాజరై మహిళా సంఘాల సభ్యులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళ సంఘాల సభ్యులకు కనీస పరిజ్ఞానం విద్య చదవడం, రాయడం రావాలని సూచించారు. అందుకు అవసరమైన పుస్తకాలను అందజేశారు. చదువుకున్న సభ్యులను చేతనే వాలంటరీగా నియమించుకొని వారిచేత విద్యను బోధించేలా చూడాలని ఐకెపి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈపీఎం సంగమేశ్వర్, సీసీలు నర్సింలు, నాగరాజు, ప్రవీణ, రవీందర్, ఆంజనేయులు, దేవి సింగ్, అకౌంటెంట్ కొండి మల్లేశం , గ్రామ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# పాలకుల బ్లండర్, తుపాన్ థండర్

## ప్రజల జీవితాలు చిన్నాభిన్నం? ఆర్‌సిఎస్ స్పష్టీకరణ

**ప్రజాపక్షం/నిజాంపేట్** : నిజాంపేట మండల కేంద్రంలో గురువారం రోజున ఆర్సిఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోనాల స్వామి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో బోనాల స్వామి మాట్లాడుతూ పాలకులు సామ్రాజ్యవాదుల పాదక్రాంతం చెంది సాగిస్తున్న విధ్వంసంకు రూపమే తుపాన్ లు పర్యావరణం సమతుల్యాన్ని దెబ్బతిస్తూ ప్రకృతి లోని గుట్టలను, అడవులను అంబానీ, అదానీ, తదితర కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడం వల్ల ప్రజల జీవితాలు చిన్నాభిన్నం చేసినారు. పాలకుల కుట్రలవల్ల సహజ సంపదలు ధ్వంసం అయినాయి. తద్వారా అకాల వర్షాలరూపంలో తుపాన్లు వస్తున్నాయి. ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా దోపిడీ చేస్తున్నాయి. తుఫాన్ వల్ల పలు రాష్ట్రాల్లోరవాణా సౌకర్యాలు అస్తవ్యస్తం చెందినవి. గ్రామాల్లోవేలాది ఎకరాల పంట నష్టంజరిగింది. నష్టపరిహారం రైతులకు చేరకుండా పాలక పార్టీల, అవినీతి అధికారుల జేబులు నిండుతున్నాయి. వరద సహాయం నిధులు ప్రజాకమిటీల ద్వారా వరద బాధితులకు అందించాలి.అకాల వర్షాల వల్ల సాగుచేసిన వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి, ఆహార ధాన్యాల పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి. వరి ఎకరాకు 70000/మొక్కజొన్న 1 లక్ష 25 వేలు, పత్తి 1 లక్ష రూపాయలు, కూరగాయలు సాగు ఎకరాకు 1 లక్ష రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలి. నగరాల్లో అస్తవ్యస్తం అయిన రోడ్లు, తాగు నీరు, విద్యుత్ సౌకర్యాలను వెంటనే మెరుగుపర్చాలని రైతుకూలీ సంఘం (ఆర్‌సిఎస్) డిమాండ్ చేస్తుంది.



# కార్మికుల సంక్షేమం కోసం నిరంతర కృషి

## బిస్లరీ ఎంప్లాయిస్ యూనియన్ అద్యక్షులు అతిమేల మాణిక్

**ప్రజాపక్షం/పటాన్ చెరు** : ఐడిఏ పాశమైలారంలోని బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో సీఐటియు అనుబందంగా యూనియన్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బిస్లరీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు. గురువారం నాడు పటాన్చెరు శ్రామిక్ భవన్లో జరిగిన బిస్లరీ ఇంటర్నేషనల్ పరిశ్రమ కార్మికుల సమావేశానికి ముఖ్య అతిథిగా అతిమేల మాణిక్ హాజరై మాట్లాడుతూ ప్రజాస్వామ్యయుతంగా ఐడిఏ పాశమైనలారం పిస్3లో గల బిస్లిరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో కార్మికులు అందరూ ఐక్యంగా సిఐటియు అనుబందంగా యూనియన్ ఏర్పాటు చేసుకున్నారని కార్మికులందరికి సిఐటియు అభినందనలు తెలియజేశారు. కార్మికుల అందరూ ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం సిఐటియు నిరంతర కృషి చేస్తుందని అన్నారు. యూనియన్ ఏర్పాటు చేసుకున్న విషయాన్ని రిజిస్ట్రేషన్ కాఫీ జతపర్చి యాజమాన్యానికి లేటర్ ఇవ్వడం జరిగిందన్నారు. యాజమాన్యం సానుకూలంగా స్పందించి త్వరలోనే యూనియన్ ఇంట్రడక్షన్ జాయింట్ మీటింగ్ ఇస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. యాజమాన్యం యూనియన్ కు సహకరించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. యూనియన్ ఏర్పాటు చేసుకున్న విషయాన్ని రిజిస్ట్రేషన్ కాపీ జతచేస్తూ కార్మిక శాఖ అధికారులు డిప్యూటీ లేబర్ కమిషనర్ జాయింట్ లేబర్, కమీషనర్, సిఐ భానూర్ డిఎస్పీ పటాన్చెరు కు లెటర్ ద్వారా సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు పటాన్చెరు ఏరియా నాయకులు బి.నాగేశ్వర రావు, ఐడిఏ పాశమైలారం క్లస్టర్ నాయకులు రాజు బిస్లరీ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ ఎన్ శేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు ,జాయింట్ సెక్రటరీ అజయ్ ఠాకూర్, కోశాధికారి నవీన్, కమిటీ సభ్యులు రాము నాయక్, అమిత్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతంగా ముగిసిన ఇండస్ట్రీ కాంక్లేవ్

**ప్రజాపక్షం/పటాన్ చెరు** : గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ హైదరాబాదులో కృత్రిమ మేదస్సు (ఏఐ) కాలంలో జన్‌జడ్ పునర్ నిర్మించే పని అంశంపై ఒక రోజు ఇండస్ట్రీ కాంక్లేవ్ ను విజయవంతంగా నిర్వహించారు. ఇది ఆదునిక పని ప్రదేశంలో అభివృద్ధి చెందుతున్న గతిశీలతను అన్వేషించడానికి ప్రముఖ పరిశ్రమ నాయకులను ఒకచోట చేర్చింది. మూన్ లైట్ సహ వ్యవస్థాపకుడు ,వ్యాపార సలహాదారు, హెచ్ వోడాపోన్ మాజీ కార్యనిర్వహణాదికారి సామ్యూల్ సెల్వకుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కీలకోపన్యాసం చేశారు. అహ్మదాబాదులో ని ఆదానీ గ్రూప్ మానవ వనరుల విభాగం మాజీ ఉపాద్యాక్షుడు ప్రస్తుతం బిట్స్ వీలాని హైదరాబాదు ప్రాంగణంలో అనుబంధ అద్యాపకుడు అనిల్ కలప విశిష్ట వక్తగా వ్యవహరించారు. ఆ సమావేశంలో ఏకాగ్రతను భంగపరిచే ప్రపంచంలో స్థిరమైన కేరీర్లు అనే అంశంపై చర్చించారు. మానవ కృత్రిమ మేదస్సు బాగస్వామ్యం ,ఉద్యోగాలను భర్తీ చేయడం కాదు. పాత్రలను పునర్నిర్వచించడం అనే అంశంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. వీటికి అదనంగా దీపక్ తాడూరు ,హర్షవర్దన్ నాయకత్వం ,మార్గదర్శకుడు (ట్రైల్ లైజర్) అనే అంశంపై ప్రసంగించారు. పిడబ్ల్యూసి ఉమెన్ లీడర్ షిప్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్‌ను పూర్తి చేసిన విద్యార్థులకు విశిష్ట అతిథులు ప్రశంసా పత్రాలను బహుకరించారు. అలాగే వేసవి ఇంటర్న్‌షిప్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన ఐదుగురు ఎంబిఏ విద్యార్థులకు అవార్డులను కూడా అందజేశారు. విద్యాసంస్థలు ,పరిశ్రమల మధ్య అర్థవంతమైన పరస్పర చర్యలను పెంపొందించే నెట్ వర్కింగ్ భోజనంతో ఈ కాంక్లేసవ్ ముగిసింది.

# పాపన్నపేట డిసిసిబి మేనేజర్‌గా దీపక్ కుమార్



**ప్రజాపక్షం/పాపన్నపేట:** పాపన్నపేట డిసిసిబి మేనేజర్ గా బి.దీపక్ కుమార్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన సిర్గాపూర్ నుండి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన మేనేజర్ కిషన్ నారాయణఖేడ్ కు బదిలీపై వెళ్లారు. ఈ మేరకు దీపక్ కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు.

# మోదుగ చెట్టు ఐదు ఆకులు ప్రత్యేక పూజలు చేసిన గిరిజనులు



**ప్రజాపక్షం/రేగోడ్:** రేగోడు మోదుగ చెట్టుకు పూజల్లోకి వినియోగిస్తారు అలాంటి మోదుగ చెట్టు కొమ్మకు మూడు ఆకులే కనిపిస్తాయి అలా కనిపిస్తే అదృష్టంగా భావిస్తారు మండల కేంద్రంలోని సంగమేశ్వర్ తాండ కు చెందిన రైతు దేవి సింగ్ పొలంలో మోదుగ చెట్టుకు ఐదు ఆకులు రావడం ఆచార్యంగా తిలకించారు గిరిజనులు పూజలు చేశారు మోదుగ చెట్టుకు కొమ్మకు మూడే ఆకులు ఉంటాయని ఐదు ఆకులును పూజలు చూడడం ఇదే మొదటి సారి అని వృద్దులు తెలిపారు.

# వికాస్ ఓకేషనల్ కళాశాలకు ఎలాంటి అనుమతులు లేవు




**ప్రజాపక్షం/సంగారెడ్డి** : సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్ లో ఉన్న వికాస్ ఓకేషనల్ జూనియర్ కళాశాలకు ఏలాంటి అనుమతులు లేవని బోర్ ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారి గోవిందరామ్ స్పష్టం చేశారు. ఒక వేళ అనుమతులు లేని సదరు వికాస్ ఓకేషనల్ కళాశాలలో విద్యార్థులను ఆడ్మిషన్ ద్వారా చేర్పిస్తే బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఏలాంటి బాధ్యత వహించదని చెప్పారు. ఇప్పటికే ఆ కళాశాలను మూసి వేయించడం జరిగిందని గురువారం కళాశాలకు నోటీసు అంటించడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# ది నెస్ట్ వృద్ధాశ్రమాన్ని సందర్శన

## బి. సౌజన్య

**ప్రజాపక్షం/సంగారెడ్డి** : జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర ఆదేశాల ప్రకారం గురువారం దినెస్ట్ వృద్ధాశ్రామని అమీనాపూర్ నుందు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి బి. సౌజన్య తనిఖీ నిర్వహించారు. ఈ తనికిలో జిల్లా సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య మాట్లాడుతూ వృద్దుల పట్ల చిన్న చూపు చూడకుండా వాళ్ల యొక్క బాగోగులు చూసుకుంటూ వారిని గౌరవంగా చూడాలి అన్నారు. అదే విధంగా వారి యొక్క భాగోగులను కూడ చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం సంగారెడ్డిని సంప్రదిచాలని తెలిపారు.

# వర్షం బీభత్సంతో 'కన్నీరు పెడుతున్న రైతన్న'

## ఆకాల వర్షంతో రైతుల కష్టాలు

## రైతు పాడి గేదెలు వరదల్లో మృతి

## కొనుగోలు కేంద్రల వద్ద తీవ్ర జాప్యం. పంటలు నీటిపాలు







**ప్రజాపక్షం/మద్దూరు/ ధూల్మిట్ట :** రైతులకు ఆరుగాలం కష్టపడిన శ్రమకు తగిన ఫలితం లేదు. రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన పంట చేతికి దక్కుతందనే ధీమా నేడు అసలే లేదు. అయినా రైతన్న మాత్రం తాము నమ్ముకున్న భూమిని నమ్మి వ్యవసాయం చేస్తూ దేశానికి అన్నం పేడుతున్నాడు. ఓవైపు అతి వృష్టి, మరోవైపు అనావృష్టి, మద్యలో ఇలాంటి అకాల వర్షాలతో అన్నదాతల జీవితాలకు భరోసా లేని పరిస్థితి తెస్తున్నాయి. వ్యవసాయం దండగ అనే అపవాదు నుండి పండుగ వాతావరనం నేలకొల్పుతాం అన్న ప్రభుత్వ హామి నేడు ఎమైందని రైతులు అడుగుతున్నారు. బుధవారం ఉదయం నుండి సాయింత్రం కురిసన వర్షానికి ఉమ్మడి మద్దూరు, ధూల్మిట్ట మండలాలలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం మరియు ధాన్యం బస్తాలు తడిసి ముద్దయ్యాయి. కొనుగోలు కేంద్రంలలో కనీస వసతులు కల్పించక పోవడంతో నిర్వహకుల నిర్లక్ష్యం ఇలా మరోసారి బయట పడింది. ధూల్మిట్ట మండల కేంద్రంలోని సుందరగిరి కిష్టయ్య రైతుకు సంబంధించిన రెండు పాడి గేదెలు వరదల్లో మృతి చెందాయి. బెక్కల్ శివాలి తండకు చెందిన లకావత్ దేవేందర్ రైతుపొలంలో వెసిన వరి పంట పూర్తిగా నేలమట్టం అయింది. ఇలా వందల ఎకరాల్లో చెతికి అందిన పంటలు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ధూల్మిట్ట మండల కేంద్రంతో పాటుగా పలుగ్రామాల్లోని కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ధాన్యం తీసుక వచ్చి ఆరబోసి 20రోజులు గడుస్తున్నా ధాన్యం కాంటలేదని, కనీసవసతులు కల్పంచలేక పోయారని దింతో తాము (రైతులు) తీవ్రంగా నష్టపోతున్నామని అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం భారీ వర్షం రైతులకు కన్నీళ్లను మిగిల్చింది. కోతకు ఉన్న వరి చాలా చోట్ల నేల వాలింది. పత్తి పంట నేల రాలడంతో రైతన్నలు కన్నీరు పెడుతున్నారు. ఓ వైపు రైతులకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు రైతుల సంక్షేమం కోసం పదేపదే ఆదేశాలు జారీ చేస్తుంటే... ఒక్కో ధాన్యం కేంద్రల వద్ద కేంద్రాల నిర్వహకులు అనేక సాకులతో తమ ధ్యాన్యంను కొనుగోలు చేయక పోవడంతో ఇలా ఇబ్బందులకు గురౌతున్నామని ఆందోళన వ్యక్తం చెస్తున్నారు. మరో వైపు దలారి వ్యవస్తను రూపుమాపడానికే ప్రభుత్వ కొనుగోలు సేంటర్లను ఏర్పాటు చేసి ధాన్యంను కొనుగోలు చేస్తున్నారు అనుకుంటే, వాటిని కిందిస్తాయి తూకాల్లో ఒక్క బస్తాకు ఐదు నుండి పది కిలోల వరకు ఎక్కువ మొత్తంలో ధాన్యం దండుకుంటున్నారని, ఐనా పోతేపోని అనుకుంటున్నా 15లోపు మ్యాచింగ్ వచ్చిన, మ్యాచింగ్ పేరుతో రైతులు ఐకేపి, సహకార సంఘం ధాన్యం కొనుగొలు కేంద్రాల మోసాలను మరోసారి రైతులు బయటపేట్టారు. ఇలాంటివి పునారావృతం కారాదని ఉన్నత స్థాయి అధికారులు, నాయకులు పలుమార్లు హెచ్చరించినా... కిందిస్థాయిలో వారి శాఖ పనితీరులో మార్పు రావడం లేదని అన్ని గ్రామాల రైతులు తమ గోడును వెళ్లబుచ్చుతున్నారు. తాము ఆరుగాళ్లం కష్టించి పండించిన ధ్యాన్యం పండించిన నేడు కొనుగోళ్లు కేంద్రాల నిర్లక్ష్యంతో నీటిపాలు ఔతున్నాయని కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఏది ఎమైనా పండించిన రైతు గోస దండుకునే దళారులకు, మిల్లర్ల ఓనర్లకు ఏం తెలుస్తుంది. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని, మరోసారి ఇలా కాకుండా చూడాలని పలువురు రైతులు కోరుతున్నారు.

తడిసిన ధాన్యం వసతులులేని కొనుగోలు కేంద్రాలు

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్,

ఉమ్మడి ధూల్మిట్ట మద్దూరు మండలంలో బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు పడ్డ బారీ వర్షం రైతులను కష్టాల పాలు చేసింది అని, మండలాలలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సొసైటీ, ఐకెపి కొనుగోలు కేంద్రాల వద్దనే తమధాన్యాన్ని విక్రయించాలని కుప్పలు పోసి రైతులు తిప్పలు పడుతున్నారని సీపీఐ సిద్ధిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ఆగ్రహం వ్యక్తం చెశారు. మ్యాచింగ్ పేరుతో కొనుగోలు కేంద్రాల వద తీర్వ జాప్యం చేస్తూ నేడు పంటను నీటిపాలు చేశారని, వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని అందె అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఈరి భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది ఇలాగే ఉంటే కోతకు ఉన్న పంటపై మరికొందరు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏదిఎమైనా ప్రభుత్వం తక్షనమే రైతుల నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలని, కొనుగొలు కేంద్రాల వద్ద గల తడిచిన దాన్యంను కొనుగొలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# సిద్దిపేట జిల్లాలో భారీ వర్షం

## వర్షానికి కొట్టుకపోయిన ధాన్యం

## అన్నదాతకు తీరని కష్టం..నష్టం

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** మెంథా తుఫాన్ ప్రభావంతో సిద్దిపేట జిల్లాలో బుధవారం ఉదయం నంపడి ఎడతేరిపి లేకుండ వర్షం కురుస్తుంది. జిల్లాలో కురిసిన భారీ వర్షం మూలంగా లోతట్టు ప్రాంతాలన్ని జలమలమైనాయి. ఆరుఉ గాలం శ్రమించి అన్నదాతకు ధాన్యం విక్రయించేందుకు యార్డుకు తీసుకవస్తే భారీ వర్షం మూలంగా ధాన్యం రాశులు వర్షానికి కొట్టుకపోయాయి. నోటికాడికి వచ్చిన పంట నీటిపాలుకావటంతో రైతుకు తీరని నష్టాన్ని మిగిల్చించి. సిద్దిపేట జిల్లా కేంద్రంతో పాటు హుస్నాబాద్, కోహెడ. తదితర మార్కెట్ యార్డులతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో భారీ వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షానికి ధాన్యం కుప్పలు వరద ప్రవాహంలో కొట్టుకపోయాయి.

## సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో 212.8 మి.మీ నమోదు


సిద్దిపేట జిల్లాలో అల్పపీడన ప్రభావంతో సిద్దిపేట జిల్లాలోని వివిధ మండలాల్లో బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు భారీ వర్షం కురిసింది. జిల్లా పరిధిలోని హుస్నాబాద్ మండల కేంద్రంలో 212.8 మిమీ వర్షాపాతం నమోదైంది. కట్కూర్ 204.మిమీ, రేబర్తి 174. మిమీ, గండిపల్లిలో 163.మిమీ, దూల్‌మిట్టలో 159.3 మిమీ, ముస్త్యాలలో 148.8 మిమీ, చిట్యాల 147.8 మిమీ, నంగునూర్‌లో 138.8 మిమీ, సముద్రాల 124.9మిమీ, పెద్దకోడూరులో 115.0 మిమీ, రాఘవాపూర్ 111.8 మిమీ, రాఘవాపూర్ 111.9 మిమీ, కొమురవెల్లి 107.మిమీ,ఇ సిద్దిపేట 96.8 మిమీ, కొండపాక 96.8 మిమీ, నారాయణరావుపేట 89. మిమీ, శనిరగం 83 మీమీ,లకుదారం 82.8 మిమీ. బెజ్జంకి 81.9 మిమీ, లకుదారం 82.8 మిమీ, చాట్లపల్లి 81.8 మిమీ, కోహెడ 78.5 మిమీ, మునిగడప 77.3 మిమీ, తిప్పారం 61.5 మిమి, కొడకండ్ల 60.5 , అంగడి కిష్టాపూర్ 52. మీ, రాంపూర్ 45.5 మిమీ, గౌరారం 40.5 మిమీ, ములుగు 37.3 మిమీ, వెంకట్రావ్‌పేట 36.మీ, ములుగు ఎఫ్‌సిఆర్ఐ 35.8, మిరుదొడ్డి 33.0మిమీ, బెజగాన్ 29.3మిమీ, హ బ్సీపూర్ 27.8మిమీ, గజ్వేల్ 27.3 మిమీ, రామారాం 25.9 మిమీ, బేగంపేట 21.5మిమీ, తుక్కాపూర్ 19.5 మిమీ, పోతారెడ్డిపేట 18.0 మిమీ, దౌల్తాబాద్ 18.5 మిమీ వర్షాపాతం నమోదైంది. తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నదాతలను వేడుకుంటున్నారు.

## జప్తు చేయబడి గోదాములలో నిల్వ ఉంచిన బియ్యం బహిరంగ వేలం

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** జిల్లాలో ప్రజా పంపిణి వ్యవస్థ కింద పంఫిణి చేయబడుతున్నబియ్యాన్ని అక్రమంగా వ్యాపారం చేస్తున్న వ్యక్తుల నుండి జప్తు చేయబడి గోదాములలో నిల్వ ఉంచిన బియ్యం సుమారు 3872.05 క్వింటాళ్ల సరుకు యేలా ఉన్నదో అలా పద్ధతిన తేది 11112025 సాయంత్రం 4.00గంటలకు బహిరంగ వేలం ద్వారా విక్రయించబడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)మాదురి నేడు ఒక ప్రకటనలోతెలిపారు. వేలంలో పాల్గొనదలచి ఆసక్తి కలిగినవారు ప్రభుత్వ ఎక్సైజ్ శాఖ గుర్తింపు పొందిన బివరీజేస్ , డిస్టీలరీ సంస్థల ప్రతినిధులు ( ప్రోహిబిషన్ ,ఎక్సైజ్ శాఖల ద్వారా ఆమోదం పొందిన వారు మాత్రమే తమ సీల్డ్ కోటేషన్లు ,సంబందిత పత్రాలను సమర్పించవలసిందిగా కోరారు. కోటేషన్లు తేది 11.11,2025 సాయంత్రం 3.00 గంటల వరకు స్వీకరించబడతాయని ప్రతినిధుల సమక్షంలో కోటేషన్లు తెరచి పరిశీలించాబడతాయని అదే రోజు సాయంత్రం 4.00 గంటలకు బహిరంగ వేలం నిర్వహించబడుతుందని వేలానికి సంబందించిన పూర్తి వివరాలను జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో సంప్రదించవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ మాదురి తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/హత్నూరః** హత్నూర మండలం కాసాల గ్రామానికి చెందిన పూసల స్వామి గౌడ్ కుమారుడు బబ్లూ వివాహం నర్సాపూర్ సమీపంలోని ఎస్‌విఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో గరువారం ఘనంగా జరిగింది. ఈ వివాహానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి హాజరై నవ వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శివం పేట మండలం పరికి బండ గ్రామ తాజా మాజీ సర్పంచ్ తమ్ముని కుమార్తె వివాహం తూప్రాన్ పట్టణ సమీపంలోని లింగారెడ్డి గార్డెన్ లో జరిగిన వివాహనాకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట బిఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, షెక్ హుస్సేన్, గొల్ల కృష్ణ, విప్లవ కన్నా తంగేడు పల్లి అంజనేయులు గౌడ్, శ్రీకాంత్ గౌడ్, చంద్రాగౌడ్, కల్లూరి హరి కృష్ణ, రమణా గౌడ్, మహిపాల్‌రెడ్డి వేణు కుమార్, వీరేశం పాల్గొన్నారు.

## నేడు బెజ్జంకిలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం

**ప్రజాపక్షం/బెజ్జంకి:** నేడు మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ బి.సౌజన్య తెలిపారు.ఈ సంధర్భంగా ఉదయం 7 గంటలకు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నుండి ముత్తన్నపేట ఎక్స్ రోడ్డు వరకు తిరిగి మరల అంబేద్కర్ చౌరస్తా వరకు ఉంటుందని అన్నారు.ఇందులో విద్యార్థులు,యువత,రన్నర్స్,వాకర్స్ తదితరులు పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## హైడ్రో జియాలజిస్టుగా వట్టిపల్లి దళిత యువతి ఎంపిక



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామానికి దళితయువతి హైడ్రోజియాలజిస్టుగా ఎంపికయ్యారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన తప్పెట్ల సంధ్య యూపిఎస్సీ ఫలితాల్లో 29వ ర్యాంకు సాధించింది. కాగా పేదరికాన్ని జయించి ఉత్తమ ప్రతిభ సాధించిన ఆమేను గ్రామస్థులు అభినందించారు.

## నేడు హుస్నాబాద్‌లో ఏరియల్ సర్వే చేయనున్న

# సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ హైమావతి

శాంతిభద్రతల విషయంలో

ఏలాంటి సమస్య రానివ్వం

పోలీస్ కమిషనర్ విజయ్‌కుమార్






**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజక వర్గంలో 40 సెంటీ మీటర్ల వర్షం కురిసిందని.. నియోజక వర్గ పరిధిలో అపారమైన పంట నష్టం జరిగిందని..వేలాది టన్నుల ధాన్యం తడిసిపోయిందని, వందలాది టన్నుల వరిధాన్యం కొట్టుకపోయిందని, మరణాలు సంభవించాయని, హుస్నాబాద్ నియోజకవర్గంలో పర్యటించి బాధితులను ఆదుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి శుక్రవారం ఏరియల్ సర్వేద్వారా హుస్నాబాద్, ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటిస్తానని హామీనిచ్చినట్లు తెలిపారు. గురువారం సిఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సిద్దిపేట జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా అధికారులతో పాల్గొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో జరిగిన పంట నష్టంపై త్వరగా అంచనావేయాలన్నారు. ఆనంతరం జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులతో మాట్లాడుతూ సిఎం ఆదేశాల మేరకు జిల్లా, డివిజన్ మండల,గ్రామ స్థాయి అధికారులు సిబ్బంది తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, అనుమతి లేకుండ ఎవరు సెలవుపై వెళ్లకూడదని,విధులకు గైర్హాజరు కావద్దని, వారి కార్యస్థానాలకు ఉండాలని చెప్పారు. వర్షాలకు సంబంధిత సమాచారానికై జిల్లా కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కంట్రోల్ రూం 24 గంటల పాటు పనిచేస్తుందని , వర్షాలకు సంబంధించి కంట్రోల్ రూం నెంబర్ 0545723000నంబన్‌కు సమాచారం అందించాలన్నారు. జిల్లా స్థాయి అధికారులతో పాటు డివిజన్, మండల క్షేత్ర స్థాయిలో అందరు అధికారులు, సిబ్బంది ఉండాలన్నారు. ఎవరికి ఏలాంటి సెలవులు ఇవ్వడం లేదని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కంట్రోల్ రూంలో ముఖ్యమైన శాఖల అధికారులు, వారి సిబ్బందితో ఏర్పాటు చేయాలని, లోతట్టు ప్రాంతాలు,లో లెవేల్ కాజ్‌వేలు,బ్రిడ్జిలు చెరువులు, వాగులు,వంకలు, కల్వర్టులు నీటివనరుల వద్ద సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. కల్వర్టులు,కాజ్‌వేలు పొంగిపొర్లుచున్న తోట ప్రజలు వాటిని దాటేందుకు అనుమతించవద్దని. ఇతర మార్గాల ద్వారా వెళ్లేలా డైవర్టు చేయాలన్నారు. చెరువులు, కుంటలు.తెగిపోకుండ ఇంజనీరింగ్ అధికారులు, వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధంగా అవసమైఐ వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. శాంతిభద్రతల విషయంలో ఏలాంటి ఇబ్బంది కలుగకుండ పోలీసు సిబ్బందిని ఆదేశించినట్ల తెలిపారు. ఏలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకరావాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయ్ అధికారి తనూజ, డిఆర్డీఓ జయదేవ్, ఎఈ ఎలక్ట్రికల్ చంద్రమౌళి, సిపిఓ ధశరథ్, డిఎంహెచ్ఓ ధన్‌రాజ్. డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి సందన్న వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తుఫాన్ బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** మొంథా తుఫాన్‌తో సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల వల్ల జిల్లా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని. చేతికొచ్చిన పంటలు వరదనీటిలో కొట్టుకపోవటంతో రైతాంగం కన్నీళ్లు పర్యాంతమైనారని రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే స్పందించి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ డిమాండ్ చేశారు. భారీ వర్షాల మూలంగా రోడ్లన్ని జలమైనాయని, రోడ్లు ,డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. హుస్నాబాద్ మార్కెట్ యార్డులో భారీ వర్షాల మూలంగా ఐకెపి సెంటర్‌లో ఆరపోయిన ధాన్యం నీళ్ల పాలుకావటంతో రైతులు లబోదిబోమంటున్నారు. చేతికొచ్చిన పంట పూర్తిగా వర్షార్పణం కావటంతో గుండెలుతరుక్కుపోయేలా కన్నీళ్లు కారుస్తున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించి సర్వేచేసి రైతులను ఆదుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వర్షాల వచ్చిన వరదలతో అనేక గ్రామాల్లో పంటలు మునిగిపోయి పంటలన్ని ఇసుకమేటలు, బురదలతో నిండిపోయావన్నారు. ఆకాల వర్షాలతో చేతికొచ్చే సమయానికి పంట నష్టం చేకూర్చటంతో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. అధికార యం త్రాంగం సర్వే చేయాలని, కొన్ని ప్రాంతాల్లో ఐకెసి సెంటర్లు, మార్కెట్ యార్డులోఆరపోసిన ధాన్యం, నీళ్ల పాలయినాయని ప్రత్యక్షంగా కలెక్టర్‌కు కొంతమంది మహిళ రైతులు తన గోడును చెప్పుకొని ఏడ్చినట్లు తెలిపారు.అదేవిధంగా కొన్ని గ్రామాల్లో భారీ వర్షాలతో వాగులకు గల్లంతు అయిన ఆచూకి కోసం సహాయక చర్యలకు ముమ్మరం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా కొన్ని గ్రామాలకు రాకపోకలకు నిలిచిపోయాయని, కొన్ని చోట్ల ఇండ్లు కూలిపోయి పునరావసం లేకుండ ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని,వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి వారిని ఆదుకోవాలని కోరారు. భారీగా నీరు చేరటంతో పలుచో ట్ల కట్టలు తెగిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే యుద్ధ ప్రతిపాదికన వాటికి మరమ్మతులు చేయించాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల పరిహారం అందించాలని జిల్లా కార్యదర్శి మంద వపన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నీటి గుంతలో పడి బాలుడు మృతి




**ప్రజాపక్షం/కొండపాకః** కొండపాక మండలం బందారం గ్రామంలో నీటి గుంతలో పడి రెండు సంవత్సరాల కీసర దీక్షీత్ అనే బాలుడు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే బందారం గ్రామానికి చెందిన కీసర రమేష్ అనితల ఇంటి పక్కన గుంతలు ఉన్నాయి.ఆ గుంతలకు బుధవారం కురిసిన వర్షానికి నీటితో నిండిపోయాయి.రమేష్ అనితల కుమారుడు దీక్షిత్ పిల్లలతో బయట ఆడుకుంటూ ఆ నీటి గుంతలో పడిపోయాడు.బాలుడు కనిపించకపోవడంతో తల్లిదండ్రులు వెతికారు.ఆచూకీ లభించలేదు.ఇంటి పక్కన గల నీటి గుంతలో పరిశీలించగా అందులో పడిపోయి ఉన్నాడు.అప్పటికే మృతి చెందాడు.గ్రామంలో విషాదం నెలకొంది.

## తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల భీమా పథకాన్ని చట్టబద్దం చేసి అమలుచేయాలని రైతుసంఘం మండల కార్యదర్శి పయ్యముల బిక్షపతి అన్నారు. గురువారం రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పత్తి కొనుగోలు కేంద్రాలను, పత్తి పంటలను బిక్షపతి సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను పరిశీలించి అధికారులతో విన్నవించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవడం అత్యవసరమన్నారు. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలన్నారు. పంట నష్టపోయిన రైతులను గుర్తించి వ్యవసాయ శాఖ ద్వారా సర్వే చేసి వరికి రూ.40వేలు, పత్తి ఎకరాకు రూ.60వేలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బిక్షపతి, సిద్దయ్య చారి, సోమలక్ష్మి , గోవిందమ్మ, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎఎస్ఐ రమణారెడ్డి హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని మునిగడప, చాట్లపల్లి గ్రామంలో వాహదారులకు అవగాహన కల్పించారు. ఇటీవల కర్నూల్ లో జరిగిన సంఘటను వివరిస్తూ మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం మూలంగా రోడ్డు ప్రమాదాలు సంభవించి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలిపారు. మొదటి సారి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే 10వేల జరిమానతో పాటు జైలు శిక్ష పడుతుందని పెర్కోన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** ఆనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబానికి గురువారం ఆర్థిక సాయం అందజేశారు. మండల పరిధిలోని పీర్లపల్లి గ్రామానికి చెందిన కొడకండ్ల యాదగిరి(65) మృతి చెందిన సమాచారం అందుకున్న నియోజకవర్గ అధ్యక్షులు ఎల్లేష్ ఆధ్వర్యంలో మండల రజక సంఘం సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5000లు అందజేశారు.

## రైతును ముంచిన మొంథా తుఫాన్



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండలంలో బుధవారం కుర్షిన మొంథా తుఫాన్ రైతులను నిండ ముంచింది. రోజంతా ఎడతెరిపి లేకుండా కుర్షిన తుఫాన్‌కు కోత దశలో ఉన్న వరికి తీవ్రనష్టం జరిగింది. మండలంలో పలు గ్రామాలలో పూర్తిగా నీట మునగడంతో రైతు కంట నీరు పెడుతున్నారు. ఆరుగాలం చేసిన కష్టం నీటిపాలు కావడంతో రైతు ఆందోళన చెందుతున్నారు. చేతికందే సమయంలో తుఫాన్ రూపంలో వరి నీటిపాలు కావడం రైతులను తీవ్రంగా కుంగదీసింది. నష్ట పోయిన వరి పంటకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడి మృతి

**ప్రజాపక్షం/కొండపాకః** ప్రమాదవశాత్తు చెరువు నీటిలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన కొండపాక మండలం మర్పడగలో గురువారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే మర్పడగ గ్రామానికి చెందిన అందిపురం రమేష్ వయస్సు 32 అనే యువకుడు ఆయన తల్లి సంవత్సరీకం ఉన్నందున బట్టలు ఉతకడం కోసం చెరువుకు రమేష్, అన్న, వదిన కరుణతోపాటు చేరుకున్నారు. చెరువు మెట్ల పైన బట్టలు ఉతుకుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి నీటిలో పడిపోయాడు.ఆయనకు ఈత రాకపోవడంతో చెరువు నీటిలో మునిగిపోయాడు.అది గమనించిన ఆయన సోదరుడు రక్షించుటకు ప్రయత్నం చేసిన అప్పటికే చెరువులో మునిగిపోయాడు.కొద్దిసేపటి తర్వాత అతనిని బయటకు తీయగా మృతి చెందాడు.

# తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### అధికారులకు కలెక్టర్ ఆదేశం



**ప్రజాపక్షం /జనగామ :** మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, మార్కెటింగ్, రెవెన్యూ, డిఆర్‌డిఓ సంబందిత శాఖల అధికారులతో రివ్యూ నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల్ని అలర్ట్ చేయడంతో పాటు ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి నిల్వ చేసి,ఆరబెట్టిన పంట నష్టపోకుండా టార్పాలిన్స్ ఇవ్వాలన్నారు. తుఫాన్ గురించి రైతులకు వివరించి అప్రమత్తం చేయాలని, రానున్న మూడు రోజుల పాటు అవసరమైతే వరి కోతలు జరగకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని, వెంట వెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకొని ట్యాబ్ ఎంట్రీలు చేయాలన్నారు. జిల్లాకి అరెంజ్ అలర్ట్ వచ్చిననేపథ్యంలో ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు అవసరం అయితేనే బయటకు రావాలని, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అందరు అందుబాటులో ఉండాలన్నారు. లోలెవట్ కాజ్‌వేల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రెవెన్యూ, పోలీస్, ఇర్రిగేషన్ అధికారులు వాటర్ లెవల్ మానటరింగ్ చేస్తూ పర్యవేక్షణ చేయాలన్నారు. వర్షం ఎక్కువైతే అవసరమైన చోట పాటశాలలకు సెలవు ప్రకటించాలని, ఇళ్లు, రహాదారులు, చెట్లు కూలిపోవడం వంటి వాటిని పర్యవేక్షించాలన్నారు. రహాదారుల వద్ద అలర్ట్‌గా ఉండాలని, రవాణా పరంగా ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. రఘునాథపల్లి వద్ద ఎప్పటికి అప్పుడు నీటిని తొలగించాలని, జనగామ పట్టణంలోనూ వర్షం నీరు నిలవకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు.

### ధాన్యం కొనుగోళ్ల సమస్య పరిష్కారానికి కం ట్రోల్

ధాన్యం కొనుగోళ్ల సమస్య పరిష్కారానికి కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంకు ఫిర్యాదు చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తుందని, కంట్రోల్ రూం ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార బాధ్యతలు అధికారులకు అప్పగించడం జరిగిందన్నారు. లారీలు, గోను సంచులు, కొనుగోళ్ల ప్రక్రియ, మానిటరింగ్ వంటి వాటి కోసమే కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్నారు. రైతులు కంట్రోల్ రూం 8520991823 నెంబర్‌కు కాల్ చేయాలన్నారు.

# నవంబర్ 10న వికసిత భారత్ పాదయాత్ర




**ప్రజాపక్షం / జనగామ :** కేంద్ర ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నంబర్ 10న వికసిత్ భారత్ పాదయాత్ర జరగనుందని మేర యువ భారత్ వరంగల్ జిలాల డిప్యూటి డైరెక్టర్ అన్వేష్ చింతల తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లాభాయ్ పటేల్ 150వ జన్మదినాన్ని పురష్కరించుకొని భారత ప్రభుత్వం పలు కార్యక్రమాలకు నిర్ధేంచిందన్నారు. భారతదేశ ఖ్యాతిని చాటి చెప్పడం, ప్రజాస్వామ్య  అంశబూలని పరిపుష్టం చేయడం, దేశం కోసం పాటుపడిన త్యాగధనులను స్మరించుకుంటూ యువతలో ఐక్యత భావాన్ని మరింత బలోపేత చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమం రూపదిద్దుకుందన్నారు. దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యాన్ని ముఖ్యంగా యువత ధ్వారా స్పష్టంగా బలోపేతం చేస్తూ జాతీయ నాయకుల్ని ఘన నివాళి అర్పించనుందన్నారు. వ్యాసర చరణ పోటీలు, క్విజ్ తదితరవి చేయనున్నామని, జిల్లాలో మూడు రోజుల పాటు 8 నుండి 10 కిలోమీటర్ల పాదయాత్ర జరగనుందన్నారు. ప్రతిజ్ఞ చేయటం ఏక భారత్ ఆత్మ నిర్వర్భారత్ వంటి వాటిపై సాంస్కృతిక కార్యక్రమాలు సర్టిఫికెట్ ప్రధానం ఉంటుందన్నారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటి ఆఫీసర్ శ్రీధర్ సూరునేని, డిఆర్ఓ పల్లవి, డిప్యూటి ఎస్ఓ ఆఫీస్ సూపరిండెంట్ ప్రసాద్, భారత ప్రభుత్వం చే నామినేట్ చేయబడిన అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో రైతులకు అపార నష్టం

**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలో గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి అరుకాలంలో కష్టపడి పండించిన వరి అకాల వర్షంతో నీటిలో తడిసి మొలకలు వేత్తిన వరిని చూసి రైతులు కృంగి ఫోనున్నారు రైతులకు తీవ్ర నష్టం వచ్చి అప్పుల పలు అయ్యో పరిస్థితి కనపడుతుంది.మొంథా తుపాన్ అకాల వర్షంతో పకృతి వలయానికి తీవ్రంగా వరి పంట దెబ్బ తిన్నది వరి పంట నష్టంతో రైతు బికారిగా మార నున్నాడు బుధవారం గాలి వానతో వచ్చిన మొంథా తుపాను అటు కోత కొచ్చిన వరి చేలు పత్తి చేలు ఇటు మిర్చి రైతులకు కంటి మీద కునుకు కేకుండా చేసింది బికరమైన గాలి వర్షంతో  వరి చేలు పొలంలో అడ్డంగా ఒరిగి పోయింది.  వర్షాలతో వరి చేలు పత్తి మిర్చి వాతావరణం బాగా లేక రైతులు ఇబ్బంది పడుతుంటే మరో పక్కా మొంథా తుపాన్ వచ్చి రైతుల నడ్డి విరిచింది. ఏది ఏమైనా నష్ట పోయిన పంటలను ప్రభుత్వం గుర్తించి దేశానికి అన్నం పెట్టె రైతన్నలకు  నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని పలు రైతు సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# మొంథా తుపాన్ నష్టానికి ప్రభుత్వం ఆదుకోవాలి

### అధికారులు పంట నష్టాన్ని  సర్వే చేవేయాలి

### బిఎస్పీ జిల్లా అధ్యక్షులు పొన్నం భిక్షపతి గౌడ్

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేందర్ంలోని కుందనపల్లి గ్రామంలో మెంథా తుఫాన్ వల్ల జరిగిన అపార నష్టాన్ని అంచన వేసి ఆదుకోవాలని బి.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు పొన్నం బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు. గ్రామంలోని రైతులతో ప్రజలతో కలిసి ఉధృతంగా పారుతున్న వాగును పరిశీలిస్తూ ఈ సందర్భంగా పొన్నం భిక్షపతి గౌడ్  మాట్లాడుతూ..కుందనపల్లి గ్రామంలోకి వాగునీరు చేరడం ద్వారా ప్రజలు తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్నారని, రైతులు ఆరుకాలం పండించిన పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షం వల్ల కొన్ని వందల ఎకరాల పత్తి వరి పంటలు నేలమట్టం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ నడిబొడ్డులోని పోచమ్మ గుడి వద్దకు నీరు చేరడం అంటే వాగు యొక్క ఉధృత పరిస్థితిని ప్రభుత్వం అధికారులు ఆలోచించాలని, జరిగిన నష్టానికి ఊరులోని ప్రజలను అత్యవసర ఆశ్రమ శిబిరాలను ఏర్పాటు చేసి నీరు వైద్యం అందించాలన్నారు. అదేవిధంగా తుఫాన్ వల్ల సర్వం కోల్పోయిన పేద ప్రజలను రైతులను గుర్తించి వారికి సత్వరమే లబ్ధి చేకూర్చాలని లేని యెడల గ్రామలోని ప్రజలు అందరితో కలిసి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద తుఫాను వల్ల నష్టపోయిన ప్రజలతో రైతులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడతామని బిక్షపతి హెచ్చరించారు.  ఈ కార్యక్రమంలో మాడుగుల ప్రకాష్, ఆరకొండ సదానందం, మాడుగుల రవి, నడిగోట రమేష్, ఆనువుల రాజయ్య, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

### ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** తుపాన్ తీవ్రత వల్ల నష్టపోయిన ప్రజలందరి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండలంలోని హరిజన కాలనీ (విష్ణుపురం) గ్రామంలో ఇళ్లు నీట మునగడంతో అదేవిధంగా దర్దేపల్లి సమీపంలోని కల్వర్టు నీటి ప్రవాహ ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆయా ప్రాంతాలను సందర్శించి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు జరుగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. అదేవిధంగా ఇటీవల ప్రారంభమైన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డులు, గ్రామీణ రహదారులు వర్షాల వల్ల దెబ్బతినకుండా అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రజలతో ఉంది, వర్షాల వల్ల ఎవరు ఆందోళన చెందకండని, ప్రతి ఒక్కరి సమస్య పరష్కారం కోసం తాను కట్టుబడి ఉన్నానన్నారు. ఆమె వెంట తహశిల్దార్ నాగేశ్వర చారి, ఎంపీడీవో వేదవతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ కుమారస్వామి, నాయకులు శ్రీనివాస్, రాఘవరావు, యాకాంతరావు, యాకయ్య, యాదగిరి, సోమన్న, రవి, హరీష్, నాగయ్య, వెంకన్న, రమేష్, కుమార్, తదితరులున్నారు.

## కలెక్టర్‌కు మర్యాదపూర్వకంగా కలిసిన డిపిఒ

**ప్రజాపక్షం / జనగామ :** జనగామ డిపిఓగా బాధ్యతలు స్వీకరించిన ఎ నవీన్ గురువారం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పూల మొక్కను అందజేశారు. విధుల్లో జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ డిపిఓ నవీన్‌కు తెలియజేశారు.

## ఐకెపి, సొసైటీ కేంద్రాల హమాలీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా మలేశం

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీః** ఐకెపి, కో ఆపరేటివ్ సొసైటీ సెంటర్స్ హమాలీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షునిగా మొగిలిపాలెం మలేశం, ప్రధాన కార్యదర్శిగా కటికరెడ్డి బుచ్చన్న యాదవ్‌లు ఎన్నికయ్యారు. గురువారం కరీంనగర్ నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జిల్లా ఐకెపి, కో ఆపరేటివ్ సొసైటీ సెంటర్స్ హమాలీ కార్మికుల సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం నెల్లి రాజేశం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజు హాజరయ్యారు. సమావేశంలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా మొగిలిపాలెం మల్లేశం, ఉపాధ్యక్షులుగా గుర్తురి శ్రీనివాస్, పిట్టల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, కార్యదర్శులుగా గంగుల ఐలయ్య, నెల్లి రాజేశం, ప్రచార కార్యదర్శిగా జంగం లింగయ్య, కోశాధికారిగా కొప్పుల భాస్కర్‌లతో పాటు మరో ఆరుగురిని జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు బాలరాజు ప్రకటించారు. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ హమాలీల కూలీ రేట్లు పెరగడం లేదని, ఐకెపి కో ఆపరేటివ్ సొసైటీ సెంటర్స్‌లలో కార్మికులందరికీ కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని, త్రాగునీరు, మెడికల్ కిట్లు, టెంట్లు ఇతర సదుపాయాలు లేవని, ప్రతి హమాలీ కార్మికునికి గుర్తింపు కార్డులు ప్రభుత్వం ఇవ్వాలని, పనిచేస్తున్న క్రమంలో హమాలీ కార్మికులకు ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే ప్రభుత్వమే భరించాలన్నారు. హాస్పిటల్ ఖర్చులు, చికిత్స అందించి ఆదుకోవాలని, ప్రతి కార్మికునికి హెల్త్ ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చేయించి ఇవ్వాలన్నారు. సివిల్ సప్లై గోదాముల్లో పనిచేస్తున్న కార్మికులకు ఏ విధమైన కూలీ రేట్లు ఇస్తున్నారో ఐకెపి కో ఆపరేటివ్ సొసైటీ సెంటర్లలో పనిచేసే కార్మికులకు సైతం ఆ కూలీ రేట్లు వర్తింపజేయాలన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పనకై పోరాడుతామని మల్లేశం, బుచ్చన్న యాదవ్ తెలిపారు.